ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

సామాజిక తెలంగాణ

APTEL/2011/39851

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 269 | మంగళవారం 26-05-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

బీజేపీవి రాజకీయ డ్రామాలు

ఒక వైపు పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రజల నడ్డి విరుస్తోంది

- మరో వైపు రైతులకు భరోసా అంటూ బస్సు యాత్ర
- రైతు వ్యతిరేక విధానాలతో ప్రజలకు మోసం
- రైతు పండించే ప్రతి గింజ కేంద్రం కొనాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి :సామాజిక తెలంగాణ.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ, ప్రజల అసలు సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకు రైతు గోస -- బీజేపీ భరోసా పేరుతో బస్సు యాత్రలు చేపట్టడం పూర్తిగా రాజకీయ డ్రామా అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెల్చి చెప్పారు. సోమవారం మంత్రి పొన్నం ఓ ప్రకటన విడుదల చేస్తూ... రోజురోజుకు పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో రైతులపై సాగు వ్యయం భారీగా పెరిగిందన్నారు.. ట్రాక్టర్లు, మోటార్లు, రవాణా ఖర్చులు అన్నీ పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ రైతు సంక్షేమం గురించి మాట్లాడుతున్న బీజేపీ నిజంగా తెలంగాణ రైతులపై ప్రేమ ఉంటే పెట్రోల్ ధరలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పైవ త్రిడి తేవాలన్నారు రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో కేంద్రం విఫలమైంది. కొనుగోలు చేసిన ధాన్యంలో బాయిల్డ్ రైస్ సాంక్షన్ చేయడంలో, లేవీ రైస్ కు అనుమతులు ఇవ్వడంలో సహకరించడం లేదని మండి పడ్డారు. ఇప్పటికి కేవలం 53.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు మాత్రమే

-మిగతా 2 లో

ఇందిరమ్మ పేరు పలికే అర్హత లేదు

- డబుల్ బెడ్రూం ఇండ్లు లేని గ్రామాల్లో ఓట్లు అడగొద్దు
- కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్

హైదరాబాద్ సామాజిక తెలంగాణ.

సొంత చెల్లి, బావ ఫోన్‌లు కూడా ట్యాప్ చేసిన కేటీఆర్‌కు ఇందిరమ్మ పేరు పలికే అర్హత కూడా లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ట్వీట్ చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏండ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇండ్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏంటో గ్రామాల్లోకి వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు హితవు పలికారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. వచ్చేనెల

-మిగతా 2 లో

కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం

ఆదానీ, అంబానీలను మించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్లు
- సోలార్ పవర్, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో ఎదగాలి
- రుణపరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నాం
- రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటుకు సహకారం
- వర్చువల్ గా 8వేల స్వయం సహాయక భవనాలకు శంకుస్థాపన
- మహిళా సంఘాలతో నేరుగా మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సామాజిక తెలంగాణ.

తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ అల్టిమేట్ టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వారు ఆర్థికంగా ఎదిగి ఆదానీ, అంబానీలను మించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో మహిళా సాధికారత, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-మిగతా 2 లో

పెట్రో మంట

- మరోసారి పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు
- పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు
- పది రోజుల్లో నాలుగో సారి ధరలకు రెక్కలు
- సామాన్యుడిపై పెనుభారం.. మోడీ సర్కారుపై జనాగ్రహం

న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ.

కేంద్రంలోని మోడీ సర్కారు దేశ ప్రజలకు విడతలవారీగా షాక్‌లు ఇస్తోంది. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను మరోసారి పెంచింది. పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరగడంతో సామాన్య ప్రజలకు అదనపు భారం తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం తాజాగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతున్నట్టు ప్రకటించింది. లీటర్ పెట్రోల్‌పై రూ.2.61, లీటర్ డీజిల్‌పై రూ.2.71 పెంచింది. పెరిగిన ఈ కొత్త ధరలు సోమవారం ఉదయం ఆరు గంటల నుంచి

-మిగతా 2 లో

మహిళా సాధికారతకు 'ప్రజా ప్రభుత్వం' పెద్దపీట

- రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలతో సరికొత్త రికార్డు
- వడ్డీ లేని రుణాల పరిమితి రూ.10 లక్షలకు పెంపు
- ఒకేసారి 8 వేల స్వయం సహాయక సంఘాల భవనాలకు భూమిపూజ
- కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ సామాజిక తెలంగాణ.

రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 8,000 సంఘాల భవన నిర్మాణాలకు వర్చువల్ విధానంలో జరిగిన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న

-మిగతా 2 లో

మోదీ..గ్రేట్

- భారత్ అతి శక్తివంతమైన దేశమన్న ట్రంప్
- మోదీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి
- మోదీకి ఏ సాయం కావాల్సినా చేస్తాం
- నేరుగా నాకే ఫోన్ చేయవచ్చు
- భారత్ అమెరికాకు నమ్మకమైన మిత్రుడంటూ కామెంట్
- ప్రధానిని ప్రశంసలతో ముంచెత్తిన పెద్దన్న

2

ఒక్క రక్తపు చుక్కతో క్యాన్సర్ నిర్ధారణ..

2

బహిరంగ ప్రదేశాల్లో నమాజ్ నిషేధం

- అలాగే జంతు బలులు కూడా నిషిద్ధం
- అధికారులను ఆదేశించిన యూపి సిఎం

లక్నో సామాజిక తెలంగాణ.

దేశవ్యాప్తంగా బక్రీద్ వేడుకలకు సన్నాహాలు జరుగుతున్న వేళ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం ప్రకటించింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడేందుకు సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. బక్రీద్ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో నమాజ్‌ల నిర్వహణ, జంతుబలిని అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు లఖ్‌నవూలో

-మిగతా 2 లో

తెలంగాణలో రోహిణీ కార్తె ఎఫెక్ట్..

- తెలంగాణలో 46.5 దాటిన ఉష్ణోగ్రతలు
- కుమురం భీం నుంచి సూర్యాపేట వరకు రెడ్ అలర్ట్
- మరో మూడు రోజులు ఇదే తీవ్రత..
- ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక

హైదరాబాద్, సామాజిక తెలంగాణ.

తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. రోహిణీ కార్తె ప్రవేశించిన వేళ భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. తెలంగాణ ప్రణాళిక సంఘం మే 25న విడుదల చేసిన గరిష్ట ఉష్ణోగ్రతల వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. చాలా ప్రాంతాల్లో ఎండ తీవ్రత

-మిగతా 2 లో

బహిరంగ ప్రదేశాల్లో నమాజ్ నిషేధం

మొదటి తరువాయి

సోమవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం యోగి పలు సూచనలు చేశారు. ప్రార్థనలు కేవలం మసీదులు, ఈద్గాహ్‌ల పరిధిలోనే జరగాలని.. రోడ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో అనుమతి ఉండదని తెలిపారు. ఒకవేళ అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే పరిస్థితి ఉంటే షిఫ్టుల్లో నమాజ్ నిర్వహించాలని సూచించారు. అలాగే.. జంతుబలి విషయంలోనూ కఠిన నిబంధనలు అమలు చేయాలని యోగి ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో కుర్బానీ పూర్తిగా నిషేధమని, ప్రభుత్వం నిషేధించిన జంతువులను బలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. కుర్బానీ అనంతరం కూడా పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, సరైన పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించింది. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖను అప్రమత్తం చేశారు సీఎం యోగి. రాష్ట్రంలోని సున్నిత ప్రాంతాలు, ఈద్గాహ్‌లు, మసీదుల వద్ద అదనపు భద్రతా బలగాలను మోహరించాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అల్లర్లకు ప్రేరేపించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. అల్లర్లు సృష్టించే వారిపై అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఈద్గాహ్‌ల వద్ద పోలీస్ బలగాలు మోహరించాలని, సున్నితమైన ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాలు, డ్రోన్‌లతో నిఘా చేపట్టాలన్నారు.

తెలంగాణలో రోహిణీ కార్తె ఎఫెక్ట్..

మొదటి తరువాయి

45 డిగ్రీల నుండి ఏకంగా 46.5 డిగ్రీల సెల్సియస్కు చేరడంతో జనం ఇళ్ల నుండి బయటకు రావడానికే భయపడుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే మొదలవుతున్న ఎండ తీవ్రత, మధ్యాహ్నానికి నిప్పుల కొలిమిని తలపిస్తోంది. రాష్ట్రంలోనే అత్యధికంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యధికంగా 46.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. దీనితో పాటు సూర్యాపేట, మంచిర్యాల జిల్లాల్లో 46.4 డిగ్రీలు, నల్గొండ, ఖమ్మం, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 46.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. పెద్దపల్లి, హనుమకొండ జిల్లాల్లో 46.2 డిగ్రీలు, జగిత్యాలలో 46.1 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, మహబూబాబాద్ జిల్లాల్లో 45.9 డిగ్రీలుగా ఎండ తీవ్రత నమోదైంది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, జనగామ, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటేసి రెడ్ అలర్ట్ పరిధిలోకి వచ్చేశాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ విషయానికి వస్తే.. నగరంలో 42.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, చుట్టుపక్కల ఉండే మేడ్చల్–మల్కాజ్ గిరిలో 42.4, రంగారెడ్డిలో 43.1, సంగారెడ్డిలో 42.1 డిగ్రీల చొప్పున ఎండలు ఉన్నాయి. కేవలం నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మాత్రమే నిన్నటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే తక్కువగా నమోదై కాస్త ఉపశమనం కలిగించాయి. అయితే, రాబోయే మూడు రోజుల వాతావరణ ముందస్తు సూచనలు కూడా ఏమాత్రం ఆశాజనకంగా లేవు. రానున్న రోజుల్లో ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాల్లో ఎండలు మరింత ముదిరి 45.7 డిగ్రీల వరకు వెళ్లే ప్రమాదం ఉందని అధికారులు అప్రమత్తం చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో ప్రయాణాలు తగ్గించుకోవాలని వాతావరణ శాఖ సూచించింది.

పెట్రో మంట

మొదటి తరువాయి

దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. అయితే ఇది పది రోజుల వ్యవధిలో జరిగిన నాలుగో ధరల పెంపు కావడం గమనార్హం. దేశంలో వరుసగా పెరుగుతున్న ఇంధన ధరలతో ఇప్పటికే సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, తాజా పెంపు మరింత భారాన్ని మోపనుంది. గత పది రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు కలిపి లీటరుకు దాదాపు రూ. 8 వరకు పెరిగాయి.

వివిధ నగరాల్లో పెరిగిన ధరలు ఇలా

తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 102.12కు చేరుకోగా, డీజిల్ ధర రూ. 95.20కు పెరిగింది. ముంబయిలో లీటర్ పెట్రోల్ ధర రూ. 111.18కి, డీజిల్ ధర రూ. 97.83కి చేరింది. బెంగళూరులో లీటర్ పెట్రోల్ ధర రూ. 110.93కి, డీజిల్ ధర రూ. 98.80కి పెరిగింది. చెన్నైలో లీటర్ పెట్రోల్ ధర రూ. 107.77కు, డీజిల్ ధర రూ. 99.55కు ఎగబాకింది. కోల్‌కతాలో లీటర్ పెట్రోల్ ధర రూ. 113.47కి, డీజిల్ ధర రూ. 99.82కి చేరింది. ఇక తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్‌పై రూ. 2.88 పెరిగి.. ధర రూ. 115.73కి చేరుకుంది. లీటర్ డీజిల్‌పై కూడా రూ. 2.88 పెరిగి.. ధర రూ. 103.82కు ఎగబాకింది. మరోవైపు ఏపీలోని విజయవాడలో లీటర్ పెట్రోల్ ధర రూ. 117.75కి, లీటర్ డీజిల్ ధర రూ. 105.43కు చేరింది.

పదవుల కోసం వారు అక్కర్లేదు

మొదటి తరువాయి

బదులిస్తామని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఇకపోతే కుల రాజకీయాలు, ప్రత్యర్థి పార్టీల విమర్శలు, పార్టీ అంతర్గత పరిస్థితులపై జనసేన పార్టీ సమావేశంలో ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడులో రాజకీయాలు చాలా సాఫీగా సాగిపోయాయని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అక్కడి రాజకీయాలను చూస్తే అసూయ కలిగేంత సులభంగా జరిగాయని అన్నారు. తాను పదేపదే కులం గురించి మాట్లాడుతున్నానని కొందరు విమర్శిస్తున్నారని పేర్కొన్న పవన్.. తాను ఎప్పుడైనా కుల నాయకుడినని చెప్పానా? మిగతా పార్టీ నేతలు కులం గురించి మాట్లాడటం లేదా? అంటూ ప్రశ్నించారు. కులాలను రెచ్చగొట్టే మనస్తత్వం సమాజానికి మంచిది కాదని సూచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన చర్చలపై కూడా ఆయన స్పందించారు. 'నేను అమిత్ షాతో మాట్లాడిన విషయాలు బయటవాళ్లకు ఎలా తెలుస్తాయి? ఏపీ బీజేపీ నేతలు ఎందుకు స్పందించలేదు? వైసీపీ నేత జైలుకెళ్లాలని నేను ఎందుకు కోరుకుంటాను? ఒక నాయకుడు జైలుకెళ్తే జనసేన ఎదుగుతుందా?' అంటూ వ్యాఖ్యానించారు. కేంద్ర హోంమంత్రితో రాష్ట్ర అభివృద్ధి అంశాలపైనే మాట్లాడతాం.. ఇలాంటి ఆరోపణలు చేయడం వ్యవస్థను అవమానపరచడమేనని పవన్ అన్నారు. తాను అమిత్ షాను కలిసింది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమేనని స్పష్టం చేశారు. 'నేను అన్నింటికీ తెగించే రాజకీయాల్లోకి వచ్చాను. శత్రువు బలంగా ఉన్నప్పుడే ఎదుర్కొంటా.. బలహీనులను కాదు' అని వ్యాఖ్యానించారు. 'మాకు కూడా కోపాలు, బాధలు ఉంటాయి. చూస్తూ ఊరుకుంటామని అనుకోవద్దు. దేనికైనా ఒక హద్దు ఉంటుంది.. భరిస్తాం.. సహిస్తాం.. అవసరమైతే తాట తీస్తాం' అంటూ పవన్ హెచ్చరించారు.

ఒక్క రక్తపు చుక్కతో క్యాన్సర్ నిర్ధారణ..

-సరికొత్త పరికరాన్ని అభివృద్ధి చేసిన చైనా పరిశోధకులు

-10 వేల రెట్లు ఎక్కువ కచ్చితత్వం



న్యూఢిల్లీ,

క్యాన్సర్ నిర్ధారణలో వైద్యులు ప్రస్తుతం ఉపయోగిస్తున్న వైద్య పరికరాల పరిమాణం చాలా పెద్దది. చైనా సైంటిస్టులు.. దీనిని చేతిలో పట్టే ఒక పరికరంగా కుదించగలిగారు. 'నానోఫొటోనిక్ బయోసెన్సింగ్' అనే పరికరాన్ని చైనాలోని (హాంగ్‌జౌ) 'వెస్ట్‌లేక్ వర్సిటీ' సైంటిస్టులు తయారుచేశారు. దీనిపై 'నేచర్ ఫొటోనిక్స్' జర్నల్ కథనం ప్రకారం, ఒకే ఒక్క రక్తపు చుక్కను తీసుకొని.. 'నానోఫొటోనిక్ బయోసెన్సింగ్' పరికరం అత్యంత కచ్చితమైన ఫలితాన్ని ఇస్తుంది. సంప్రదాయ పద్ధతుల్లో ఉండే కచ్చితత్వంతో పోల్చితే..దీంట్లో 10,000 రెట్లు ఎక్కువ కచ్చితత్వంతో క్యాన్సర్‌ను గుర్తించొచ్చు. మన శరీరంలో క్యాన్సర్ ఉందా? లేదా? అన్నది చెప్పేది రక్తమే. దీంట్లో వచ్చిన మార్పులను గుర్తించడానికి కాంతి కిరణాలను ఉపయోగిస్తారు. దీనిని విశ్లేషించడానికి చైనా శాస్త్రవేత్తలు ప్రత్యేకమైన 'త్రీడీ చిప్'ను ఉపయోగించారు. రక్తంలోని సూక్ష్మమైన మార్పును గుర్తించటంలో 'నానోఫొటోనిక్ బయోసెన్సింగ్' పరికరానికి ఈ త్రీడీ చిప్ దోహదపడుతుంది.

కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం

మొదటి తరువాయి

సెక్రటేరియట్ నుంచి వర్చువల్ విధానంలో ఏకంగా 8,000 స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశారు. ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో మహిళా భవనాలకు పునాది రాళ్లు వేయడం దేశంలోనే ఒక సంచలన నిర్ణయమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ ఉన్నత స్థాయి వర్చువల్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన భారీ రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని సీఎం స్పష్టం చేశారు. సాధారణంగా సోలార్ ఎనర్జీ అంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు గుర్తొస్తారని, కానీ తెలంగాణలో మహిళా సంఘాల ద్వారానే 1,000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తున్నామని వెల్లడించారు. అలాగే రిలయన్స్ వంటి సంస్థలు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాలను సైతం ఇకపై మహిళా స్వయం సహాయక సంఘాల చేతుల్లో పెట్టబోతున్నామన్నారు. మహిళల వ్యాపార సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా బ్యాంక్ లింకేజీ లోన్ల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటివరకు రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ లోన్లు అందించామని, సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.1,390 కోట్లు చెల్లించిందని గుర్తు చేశారు. పెద్ద పెద్ద వ్యాపారులు అప్పులు ఎగ్గొట్టి పారిపోతున్న ఈ రోజుల్లో.. మహిళలు మాత్రం తీసుకున్న ప్రతి రూపాయిని నిక్కచ్చిగా చెల్లిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆడబిడ్డలు ప్రతి గింజకూ జవాబుదారీగా ఉంటారని, అందుకే ఇకపై మిల్లులు, గోడౌన్లలో ధాన్యం స్టాక్స్ పెట్టకుండా, మహిళా సంఘాలే నేరుగా వడ్లు కొనుగోలు చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ రుణాలను మంజూరు చేస్తామన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ సూపర్ బాజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామిగా ఉంటుందని, పట్టణ ప్రాంతాల్లో వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను చాలా తక్కువ ధరకే లీజుకు ఇస్తామని చెప్పారు. ఇవి దేశంలోనే బెస్ట్ సూపర్ బాజార్లుగా, డీమార్ట్, బిగ్ బాజార్ల కంటే మిన్నగా క్వాలిటీ వస్తువులతో కస్టమర్లను ఆకట్టుకోవాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యత లేక పంట పొలాల్లో పిట్టలను కొట్టడానికి ఉపయోగపడ్డాయని, కానీ తమ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు పొలపిట్టల్లా కనిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మోదీ..గ్రేట్

-భారత్ అతి శక్తివంతమైన దేశమన్న ట్రంప్

-మోదీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి

-మోదీకి ఏ సాయం కావాల్సినా చేస్తాం

-నేరుగా నాకే ఫోన్ చేయవచ్చు

-భారత్ అమెరికాకు నమ్మకమైన మిత్రుడంటూ కామెంట్

-ప్రధానిని ప్రశంసలతో ముంచెత్తిన పెద్దన్న

న్యూఢిల్లీ,

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రశంసలు కురిపించారు. భారత్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. మోదీ చాలా గ్రేట్.. ఆయనకు తాను పెద్ద అభిమానిని.. అంటూ ట్రంప్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశం ఏది కావాలనుకుంటే.. దానిని సాధించి తీరుతుంది.. అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

ఢిల్లీలో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

అమెరికా 250వ స్వాతంత్ర్య వేడుకలు ఢిల్లీలో కలర్‌ఫుల్‌గా జరిగాయి. ఈ నేపథ్యంలో భారత్ పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ శాఖ మంత్రి రూబియో ఆధ్వర్యంలో ఆదేశ ఎంబసీ ఢిల్లీలో ఓ కార్యక్రమం నిర్వహించింది. ఈ క్రమంలో భారతలోని యూఎస్ రాయబారి సిరియా గోర్, అలాగే రూబియోతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ లైవ్ ఫోన్‌కాల్‌లో మాట్లాడారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ రికార్డులు సృష్టిస్తోందన్నారు. ఇక, రూబియో... అమెరికా చరిత్రలోనే గొప్ప విదేశాంగ కార్యదర్శిగా నిలుస్తారని ట్రంప్ అన్నారు. ఇక, భారత్ అంటే తనకు ఎంతో ఇష్టమని.. ప్రధాని మోదీ గొప్ప నాయకుడు.. తనకు మంచి స్నేహితుడు అంటూ చెప్పుకొచ్చారు. అంతేకాదు, నరేంద్రమోదీకి తాను పెద్ద అభిమానిని అన్నారు. భారత్‌కు ఎప్పుడైనా సహాయం అవసరమైతే.. తనను వందశాతం నమ్మవచ్చునన్నారు. భారత్‌కు ఏ అవసరం వచ్చినా.. నేరుగా తనకు కాల్ చేయవచ్చునన్నారు. ప్రధాని మోదీకి తన తరపున శుభాకాంక్షలు చెప్పాలని.. ఆయనకు తాను పెద్ద ఫ్యాన్‌ని అంటూ ఫోన్‌కాల్ ముగించారు.

త్వరలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం

ఇదిలాఉంటే.. అమెరికా, భారత్‌లు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు దగ్గరలోనే ఉన్నాయని.. ఇది త్వరలోనే జరుగుతుందని మార్కో రూబియో ఆదివారం వెల్లడించారు. ఈ ఒప్పందంతో ఇరుదేశాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అంతకుముందు రూబియో.. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి జైశంకర్‌తో భేటీ అయ్యారు.

బీజేపీవి రాజకీయ డ్రామాలు

మొదటి తరువాయి

అనుమతి ఇచ్చింది. కానీ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. కొనుగోలు కేంద్రాల్లో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేగంగా యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచాం. ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.8,749 కోట్ల కనీస మద్దతు ధర చెల్లించిందన్నారు పొన్నం. వ్యవసాయ చట్టాల పేరుతో దేశవ్యాప్తంగా రైతులను ఇబ్బందులకు గురిచేసి, 700 మందికి పైగా రైతుల ప్రాణాలు పోయే పరిస్థితి తీసుకొచ్చిన బీజేపీ ఇప్పుడు రైతులకు భరోసా ఇస్తామని చెప్పడం నమ్మశక్యం కాదని. బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తూ రైతులకు మాత్రం నయా పైస రుణమాఫీ చేయకపోవడం రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనం. అనిగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులపై లాఠీచార్జీలు చేయించిన ఘటనలు దేశం చూసింది. రైతుల బాధలను పట్టించుకోని బీజేపీ నేతలు ఇప్పుడు రైతు ప్రేమ గురించి మాట్లాడటం కపట నాటకం అన్నారు. తెలంగాణలో పండిన మొత్తం ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

మహిళా సాధికారతకు 'ప్రజా ప్రభుత్వం' పెద్దపీట

మొదటి తరువాయి

చారిత్రాత్మక నిర్ణయాలను వివరించారు. గతంలో మహిళా సంఘాలకు సొంత కార్యాలయాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో తీవ్ర ఇబ్బందులు పడేవారని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. పంచాయతీ కార్యాలయాల్లోనో, సభ్యుల ఇండ్లల్లోనో, చివరకు స్థలం లేక చెట్ల కింద కూర్చొని సమావేశాలు నిర్వహించుకునే దుస్థితి ఉండేదన్నారు. ఈ పరిస్థితిని మారుస్తూ, మహిళలకు గౌరవప్రదమైన రీతిలో శాశ్వత భవనాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ 8 వేల కార్యాలయాల నిర్మాణం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పుడు.. గత పదేళ్లుగా మహిళా సంఘాలను గాలికి వదిలేసిన బీఆర్ఎస్ నాయకులు హేళన చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. ఏడాదికి రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఇప్పిస్తామని చెప్తే విపక్షాలు నవ్వారన్నారు. "మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని మా నిబద్ధతతో నిరూపించాం. కేవలం రెండున్నర సంవత్సరాల కాలంలోనే ఏకంగా రూ. 60,000 కోట్ల రూపాయలను బ్యాంక్ లింకేజీ ద్వారా మహిళలకు అందించి చారిత్రాత్మక రికార్డు సృష్టించాం. రాబోయే రెండున్నర ఏళ్లలో ఈ మొత్తం రూ.లక్ష కోట్లే కాదు.. రూ. 1,25,000 కోట్లకు పైబడేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. మా సాధించిన ఈ విజయమే నాడు విమర్శించిన వారికి చెంపపెట్టు" అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మహిళా సంఘాలకు మరింత ఆర్థిక ఊతం ఇచ్చేందుకు వడ్డీ లేని రుణాల పరిమితిని పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఆయన తెలిపారు. గతంలో ఉన్న రూ.5 లక్షల పరిమితిని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కల చొరవతో రూ.10 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం పట్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం' అనే లక్ష్యం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా.. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకానికి సంబంధించి నిర్దిష్టమైన టార్గెట్లు (లక్ష్యాలు) నిర్దేశించి, ఒక స్పష్టమైన టైమ్ క్యాలెండర్ ను రూపొందించాలని సీఎం ఆదేశించారన్నారు. ఇది ప్రభుత్వం యొక్క సంకల్ప బలానికి, చిత్తశుద్ధికి నిదర్శనమని భట్టి విక్రమార్క కొనియాడారు. మహిళా సంఘాల సభ్యులందరూ ఈ ప్రోత్సాహాన్ని ఉపయోగించుకుని ఆర్థికంగా మరింత పైపైకి ఎదగాలని, దేశానికే దిక్సూచిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

అట్టహాసంగా పద్మ పురస్కారాలు

మొదటి తరువాయి

హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ పురస్కారాల్ని అందుకోవడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది. వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యుడు జి.వెంకట్రావుకు, క్యాన్సర్ వైద్య సేవల్లో విశేష కృషి చేసిన డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి పద్మ గౌరవం లభించింది. అలాగే కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మ అవార్డు దక్కింది. అవార్డు గ్రహీతలను రాష్ట్రపతి అభినందిస్తూ.. దేశాభివృద్ధికి వివిధ రంగాల్లో వారు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.

ఇందిరమ్మ పేరు పలికే అర్హత లేదు

ఒకటిన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని ఈనెల23న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించామని తెలిపారు. రాజకీయ సన్యాసం తీసుకుంటా అంటున్న కేటీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడగొట్టి, లోక్‌సభ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చి, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాల్లో కూడా ఓడగొట్టిన ప్రజలంతా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదని తెలిపారు.

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగబోదని స్పష్టం చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగొద్దని కేటీఆర్‌కు పొంగులేటి సవాల్ విసిరారు.

రాంటెంకి బిల్ల చూపి మోసం చేసిన ఆ"నలుగురు

-బోదిబో మంటున్న బాధితుడు బొల్లి సంజీవ్

కాటారం/సామాజిక తెలంగాణ(మే 25)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం అంకుసాపూర్ గ్రామ నివాసుడు బొల్లి సంజీవ్ మీడియా తో మాట్లాడుతూ నేను ఆటో నడుపుకొని జీవిస్తున్నానని, గత సంవత్సరం అనగా 7-12-2024 రోజు నలుగురు వ్యక్తులు నా ఇంటికి వచ్చి రాంటెంకి బిల్లను నాకు చూపించారు. అనంతరం వారు నాతో ఈ బిల్ల చాలా విలువైనది, దీనిని అమ్మితే 12 కోట్లు రూపాయలు వస్తాయని అన్నారు. అయినా వారి మాట నేను అంతగా పట్టించుకోకపోవడంతో, రాంటెంకి బిల్ల అమ్మగానే వచ్చిన డబ్బులో నుండి నీకు మేము కోటి రూపాయలు ఇస్తామని నాకు ఆశ చూపి, వారి మాయమాటలతో నన్ను సంబ్రమాశ్చార్యానికి గురిచేయ్యటం తో వారికి నేను 1,00,000/-లక్ష రూపాయలు ఇచ్చాను. అనంతరం స్టాంప్ పేపర్ పై వడ్డీకి ఇచ్చినట్లు వారు నాకు వ్రాయించి ఇచ్చారు.కొన్ని రోజుల తరువాత వారిని నేను డబ్బులు అడిగితే వాయిదా పెడుతున్నారనీ, చివరకు పోలీసులకు ఫిర్యాదు చేశాను. అయినా కూడా నాకు న్యాయం జరుగకపోగా ఆ నలుగురు డబ్బులు అడిగితే భూతులు తిడుతున్నారనీ, రేపు మాపు ఇస్తాంమని, మనోవేదన, అలాగే బెదిరింపులకు గరిచేస్తూ ఇబ్బంది పెడుతున్నారనీ, వీరివలన నాకు ప్రాణహాని ఉందనీ, నాలాగా ఎవరు మోసపోవద్దు, రాంటెంకి బిల్ల అనేది భారీ మోసం తెలియజేశారు. ఆనలుగురు1.తిప్పనపెల్లి కోటేష్, 2.దయ్యం సమ్మయ్య, 3.అంతర్గాం రమేష్, 4.మామిడి రవి వివరాలు నా దగ్గర ఉన్నప్పటికీ, నేను ఎక్కడికి వెళ్ళిన నాకు న్యాయం జరుగకుండా అడ్డుపడుతున్నారనీ ఆయన ఆవేద వ్యక్తం చేశారు. ఇకనైనా పోలీసులు నా బాధను అర్థం చేసుకొని ఇలాంటి దొంగ ముఠాలు జిల్లాలో చాలా ఉన్నాయని, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని నాకు తగిన న్యాయం చేయాలని చేతులు జోడించి వేడుకున్నాడు.

ఉత్తమ ప్రతిభ ను చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సన్మానించి నగదు బహుమతి ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బొక్క సత్తిరెడ్డి

(సామాజిక తెలంగాణ పత్రిక) ఘట్కేసర్ 25.5.26

ఇటీవల విడుదలైన పదో తరగతి (SSC) ఫలితాలలో ఘట్కేసర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి భానుప్రకాష్ నాయక్ కు 600 మార్కులకు గాను 562 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొక్క సత్తిరెడ్డి, NSUI నాయకుడు వర్షిత్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో విద్యార్థి భానుప్రక్రాష్ నాయక్ ని, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. విద్యార్థి భాను ప్రకాష్ నాయక్ కు శాలువా కప్పి, స్వీట్లు తినిపించి, 3100/- నగదు బహుమతిని అందజేసి తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భానుప్రకాష్ నాయక్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత చదువులు చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. అలాగే, పైచదువుల నిమిత్తం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సత్తిరెడ్డి భరోసా ఇచ్చారు. విద్యారంగంలో ముందడుగు వేయాలని, ఉన్నత చదువులు చదివి సమాజంలో గౌరవప్రదమైన స్థానాల్లో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. "చదువు ఒక్కటే పేదరికాన్ని పారద్రోలే ఆయుధం. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే సమాజంలో మనకు తగిన గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకమని కొనియాడారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ఉపాధ్యాయులు యశ్వాల్, సుభాషిణి గార్ల కృషిని ప్రశంసించి ప్రభుత్వ పాఠశాలలు సరైన మార్గదర్శకత్వం, కృషి తో అద్భుతమైన ఫలితాలు సాధించగలవని ఈ విజయం తో మరోసారి రుజువయ్యిందని అభిప్రాయపడ్డారు. ఈ సన్మాన కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభించిన ఆర్కే అనిత నాయక్

మోతె సామజిక తెలంగాణ న్యూస్ మే 25(ప్రతినిది)

ఆర్కే నాయక్ మండల పరిధిలోని దీక్షతోండ గ్రామంలో సోమవారం నాడు జరిగిన శ్రీశ్రీ అభంజనయ్య స్వామి ఐదో వార్షికోత్సవం సందర్భంగా కీర్తిశేషులు ధరావత్ హర్జన నాయక్ జ్ఞాపకా ర్థం గా వారి మనవడు ధరావత్ బో వనేశ్వర్ నాయక్ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్కే ఇంటర్నెట్ నిర్వాహకులు అనిత రామకృష్ణ నాయక్ లు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడం చాలా శుభ అభినందినియం అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హలావత్ స్వామి నాయక్ మాజీ సర్పంచ్ బానోత్ ఝాన్సీ బాబు నాయక్ బానోతు దేవల్ల నాయక్ ఆలయం నిర్వాహకులు బానోతు సైదులు నాయక్ గోపి సింగ్ నాయక్ నాగులు సైదులు రవి నాయక్ మంగ్య నాయక్ రామ్మూర్తి లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు

పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీమంత్రి. ఎమ్మెల్యే వేముల

(నిజామాబాద్ జిల్లా) మే 25.

సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డి గారి సతీమణి శనిగరం విజయ గారు కాలం చేయడంతో కొండాపూర్ లోని వారి నివాసం లో ఆమె పార్థివ దేహానికి నివాళి అర్పించి సంతోష్ రెడ్డి గారిని మరియు వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి, బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే వెంట రాజారామ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

రోహిణి కార్తె ప్రారంభం భానుడి ఉగ్రరూపం సాగు పనుల్లో నిమగ్నమైన రైతన్నలు

జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

రోహిణి కార్తె ప్రారంభం మే 25వ తేదీ సోమవారం నుండి రోహిణి కార్తె ప్రారంభం కావడంతో ఎండల తీవ్రత పెరగడమే కాకుండా వ్యవసాయ పనులు .కూడా. ఊపందుకున్నాయి రోహిణిలో ఎండలు అత్యంత భీకరంగా ఉంటాయని,"రోహిణిలో రోళ్లు పగులుతాయి" అన్న సామెతను నిజం చేస్తూ ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుతాయని పెద్దలు చెబుతుంటారు .అయితే,ఇదే సమయంలో రైతులు నూతన సాగు పనులకు శ్రీకారం చుట్టడం ఆనవాయితీగా వస్తోంది.కార్తె ప్రవేశించడంతో రైతులు తమ పొలాలను దుక్కి దున్నడానికి ,విత్తనాలను సిద్ధం చేసుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.ఎండలు మండిపోతున్నా,ముందుచూపుతో భూమిని చదును చేస్తూ వానాకాలం పంటల కోసం సమాయత్తమవుతున్నారు.ఈ సమయంలో సాగు పనులు ప్రారంభిస్తే పంటలు అధిక దిగుబడిని ఇస్తాయని రైతుల నమ్మకం.కాగా,ఎండ తీవ్రత దృష్ట్యా పొలం పనులకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని,వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అధికారులు,వైద్యులు సూచిస్తున్నారు.

పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ రమేష్ బాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఘనంగా సన్మానించిన

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు

మాతంగి ఓదెలు

మే సామాజిక తెలంగాణ పెద్దపల్లి న్యూస్

పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ సిఐ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ బాబు గారిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాతంగి ఓదెలు ఆధ్వర్యంలో ఈరోజు సిఐ రమేష్ బాబు గారిని శాలువాతో ఘనంగా సన్మానించినారు శుభాకాంక్షలు తెలియజేసినారు నాయకులు మాట్లాడుతూ రమేష్ బాబు ఎన్నో పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించినప్పుడు నేరాలను చాకచక్యంగా అదుపుచేసి నా చరిత్ర కలిగిన వ్యక్తి అని కొనియాడారు ఇలాంటి సిఐ మన పెద్దపెల్లి మహిళా పోలీస్ స్టేషన్ రావడం చాలా అదృష్టమని మహిళలకు రక్షణగా ఉంటూ మహిళలకు న్యాయం జరుగుతుందని తెలియజేసినారు.

గోవా డేవిడ్ మాస్టర్ గారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు - అర్పించిన గట్టు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు

రాయచూరు జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక) మే 25 :

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బలిగెర గ్రామానికి చెందిన గోవా డేవిడ్ మాస్టర్ గారు ఈయన గత కొన్ని సంవత్సరాల క్రితం రాయచూర్ జిల్లా కేంద్రంలో స్థిరపడ్డాడు.సోమవారం ఉదయం అనారోగ్య కారణాలవల్ల భౌతికంగా దూరమయ్యాడు. విషయం తెలుసుకున్న గట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ముక్కెరన్న మాదిగ, గట్టు మండల ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ముక్కెరన్న ,ఏలియా, గంగిమాన్ దొడ్డి మాజీ సర్పంచ్ సంతోష, రాజు మాస్టర్,లాజర్ లు కలిసి పాల్గొని గోవా డేవిడ్ మాస్టర్ గారి పార్తివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈయన అంత్యక్రియలు బుధవారం నిర్వహించబోతున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు.

సింగరేణి కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం

- వేసవిలో ఓసీపీలలో

- పని వేళలు మార్చాలి.

-గడ్డం తిరుపతి యాదవ్ ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి

మే సామాజిక తెలంగాణ రామగిరి న్యూస్

వేసవిలో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పని వేళలను తక్షణమే మార్చాలని ఐఎన్టీయూసీ పక్షాన కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు ఓసి వన్ గని ఇన్చార్జి మేనేజర్ బైరి రమేష్ ద్వారా వినతి పత్రం సమర్పించారు. వేసవి కాలంలో నిబంధనల మేరకు షిఫ్ట వేళలను మార్చాలి. మొదటి షిఫ్ట ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండవ షిఫ్ట సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. ఓసీపీలలో పనిచేసే కార్మికులకు వేసవిలో మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ పాకెట్స్ అందించాలని, కార్మికులు నీడలో విశ్రాంతి తీసుకునేందుకు చలువ పందిర్లు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెస్తున్న సింగరేణి సంస్థ జాతీయ సంపద అని, కార్మికుల ఆరోగ్యమే సంస్థ అభివృద్ధికి మూలమని ఆయన అన్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ గని పిట్ కార్యదర్శి తోకల ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రమేష్, వినయ్, చిట్టబోయిన శ్రీనివాస్, ఆరీఫ్, దిలీప్, రఘు, సమ్మయ్య, తిరుమలేష్, రాజబాబు, రాజన్న, సలీం, రాంచందర్ రావు, రవికుమార్, నరేష్ కుమార్, జంజర్ల తిరుపతి, సాతిని నాగరాజు, రాజన్న, మల్లేష్, కృష్ణ, కుమారస్వామి, దాసు, అన్వర్ పాషా, రాజం, వలి మహమ్మద్, కృష్ణమూర్తిలతో పాటు ఇతర యూనియన్ నాయకులు, మహిళలు, కాంట్రాక్టు, ప్రైవేట్ డ్రైవర్లు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న మనియార్పల్లి సర్పంచ్

జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 25.

కోహిర్ మండల్ మనియార్పల్లి విలేజ్ పెద్దింటి షఫీ కుమారుని డిన్నర్ లో కోహిర్ ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో డిన్నర్ పె టీవీద్దింటి షఫీ కొడుకు డిన్నర్ లో పాల్గొన్న మనియార్పల్లి సర్పంచ్ బి రాజకుమార్ మరియు మాచిరెడ్డిపల్లి పాష భాయ్, డీలర్ శ్రీనివాస్, మాజీ స్కూల్ చైర్మన్ సయ్యద్ గఫార్ ,మాజీ సొసైటీ డైరెక్టర్ బి భాగయ్య , సీఏ అనంతి, టీచర్ సిలార్ , అబ్దుల్ బాయ్, ఇస్సాక్ పటేల్, బక్షు బాయ్ ,ఉపసర్పంచ్ ఆరిఫ్ ,నవోజ్ పటేల్ , పెద్దింటి కరీమ్ తదితరులు పాల్గొనడం జరిగింది

ప్రజావాణి కి విశేష స్పందన

-అధికారులను ఇంటికే పంపించి సమస్యల పరిష్కారం
-ఆర్డీఓ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు సామాన్య ప్రజలకు మేలు

భువనగిరి,మే 25 సామాజిక తెలంగాణ

(ప్రజాజ్యోతి)వివిధ ,సమస్యల పై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీఓ కృష్ణ రెడ్డి అన్నారు.సోమవారం రోజు ఆర్డీఓ కార్యాల యంలోని సమావేశ మందిరంలో,జరిగిన ప్రజా వాణి కార్య క్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన అర్జీలను,ప్రత్యేక సి,ఎం,ఓ,(ఓ,ఎస్,డి,)జగన్ మోహన్ రెడ్డి పరిశీలించారు ఈసందర్భంగా,వారు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటిక ప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేలా ఆర్డీఓ కృషి చేస్తున్నారని అన్నారు.అదే విధంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు ల పట్ల ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో డి ఏ ఓ పి రాధ ఇతర అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

జీలుగు విత్తనాల పంపిణి

ఆర్మూర్,మే 25 (సామాజిక తెలంగాణ):

ఆర్మూర్ మండలం పిప్రి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిదిలోని పిప్రి ,మంథని ,అందపూర్, మగ్గిడి,ఖానాపూర్ గ్రామల రైతు సోదరులకు పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సబ్సిడి మీద జీలుగు విత్తనాలను రైతులకు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ గుండా లింగన్న, సర్పంచ్ బందెల కిరణ్ ,ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, డైరేక్టర్లు సంతోష్, మహేష్, నర్సయ్య, సంజయ్, వార్డు మెంబర్ విజయ్, సిఈవో హన్మాండ్లు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కర్తాల శ్రీనివాస్

భువనగిరి,మే 25 సామాజిక తెలంగాణ

తెలంగాణరాష్ట్ర సాధన కోసం 2009,సంవత్సరం నుండి జరిగిన వివిధ ఉద్యమ కార్యక్రమాల్లో, చురుకుగా పాల్గొంటూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో విస్తరింపజేసిన కర్తాల శ్రీనివాస్ ని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ ప్రకటించారు.ఉద్యమ సమయంలో జరిగిన ధర్నాలు, ర్యాలీలు, నిరాహార దీక్షలు, సభలు మరియు ప్రజా చైతన్య కార్యక్రమాలలో కర్తాల శ్రీనివాస్ విశేష సేవలు అందించారని ఆయన కొనియాడారు.తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన,సంక్షేమం మరియు గౌరవ పరిరక్షణలో ఆయన మరింత చురుకుగా పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, కర్తాల శ్రీనివాస్ మాట్లా డుతూ,తెలంగాణఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమ కారుడికి తగిన గుర్తింపు, గౌరవం,మరియు ప్రభుత్వ పరంగా,అందాల్సిన ప్రయోజనాల కోసం కృషి చేస్తానని తెలిపారు.ఉద్యమ కారుల ఐక్యతతోనే తెలంగాణఆత్మగౌరవం మరిం త బలపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో, ఉద్యమ కారులకు సభ్య త్వాలు అందజేయడంతో పాటు ప్రత్యేక గుర్తింపు కార్డులు కూడా జారీ చేయనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.

అన్నదానం ప్రారంభించిన ఆర్కే అనిత నాయక్

సామాజిక తెలంగాణ న్యూస్ మే 25(ప్రతినిది)ఆర్కే నాయక్

మోతె మండల పరిధిలోని బిక్య తండా గ్రామంలో సోమవారం నాడు జరిగిన శ్రీశ్రీ అభంజనయ్య స్వామి ఐదో వార్షికోత్సవం సందర్భంగా కీర్తిశేషులు ధరావత్ హర్జున నాయక్ జ్ఞాపకా ర్థం గా వారి మనవడు ధరావత్ బో వనేశ్వర్ నాయక్ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్కే ఇంటర్నెట్ ఏమీసేవకేంద్రం మోతె నిర్వాహకులు అనిత రామకృష్ణ నాయక్ లు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడం చాలా శుభ అభినందినియం అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హలావత్ స్వామి నాయక్ మాజీ సర్పంచ్ బానోత్ ఝాన్సీ బాబు నాయక్ ఆలయం నిర్వాహకులు బానోతు సైదులు నాయక్ గోపి సింగ్ నాయక్ నాగులు సైదులు రవి నాయక్ మంగ్య నాయక్ రామ్మూర్తి లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు

కమిషనర్ గారి అవినీతి అక్రమాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ నిర్వహించాలని డిమాండ్

-మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ ని విధుల నుంచి తొలగించి,
-కార్మికులను కట్టు బానిసగా చూస్తున్న కమిషన్ పై చర్య తీసుకో
-మునిసిపల్ పారిశుద్ధ కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలి.
-బిబి జేఏసీ నాయకులు వేల్పుల కుమారస్వామి, నడిపెల్లి మురళీధర్ రావు,
-ఎం.ఏ.గౌస్.లు మాట్లాడుతూ

మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికురాలు గాజనవేణ మల్లమ్మ వడదెబ్బతో చనిపోయింది. దానికి కారణమైన రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ మేడం గారి ని విధుల్లోంచి తొలగించి మల్లమ్మ కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్ట పరహారం చెల్లించాలని, కార్మికులపై పనిభారాలను తగ్గించి, కార్మికులకు రక్షణ కల్పించాలని ఈరోజు మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు ఈరోజు ఉదయం 4:00 నుంచి 9:30 గంటల వరకు విధులను బహిష్కరించి మెరుపు సమ్మె చేసి అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. కార్మికుల ఉద్దేశించి జేఏసీ నాయకులు వేల్పుల కుమారస్వామి (సిఐటియు జిల్లా అధ్యక్షులు), నడిపెల్లి మురళీధర్ రావు (టిఆర్ఎస్ అనుబంధ మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు), ఎంఏ గౌస్ (ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ నాయకులు), సమ్మెకు మద్దతు తెలిపిన 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కాపురి సూర్య లు మాట్లాడుతూ ఈనెల 21వ తారీఖున విధులు నిర్వహిస్తున్న క్రమంలో వారి దెబ్బకు గురై గాజులవేన మల్లమ్మ చనిపోయిందని ఆమె చావుకు కారణం కమిషనర్ అరుణ శ్రీ మేడం అని అందుకు తను బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి కార్మికులను కట్టు బానిసలుగా చూస్తూ, వారిపై పని భారాన్ని మోపుతూ, మానసికంగా వేధింపులకు గురి చేస్తూ, కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం 11 గంటలకు ఇండ్లకు పంపించి కార్మికులను రక్షించాల్సిన కమిషనర్ సమయపాలన లేకుండా కార్మికులతో పని చేయించడం వల్ల కార్మికులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ఈ క్రమంలో ఈ మధ్యకాలంలో ముగ్గురు కార్మికులు ఎండ దెబ్బ తగిలి ఆసుపత్రిపాలైనారని, మరో ముగ్గురు కార్మికులు మరణించారని, అవి మరవక ముందే ఇప్పుడు గాజనవేన మల్లమ్మ వడ దెబ్బతో చనిపోవడం కార్మికులను కలవరపరుస్తుందని అన్నారు. మంచినీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందివ్వకుండా నిర్దేశించిన పని పూర్తి చేయాలని లేకుంటే మాస్టర్ వేయమని, పనుల్లోంచి తీసేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా చీపుర్లు, చెప్పులు, కొబ్బరి నూనె, సబ్బులు, తట్టలు, పారలు, బ్లౌజులు, మాస్కులు ఇవ్వకుండా పనులు చేయిస్తున్నారని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జేఏసీగా అనేకసార్లు కమిషనర్ గారిని కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా చెత్తబుట్టలో పడేసారని అన్నారు. కమిషనర్ నిర్లక్ష్యం వల్ల నిరంకుశత్వం వల్ల ఒక నిండు ప్రాణం బలైందని ఆవేదన వ్యక్తం చేశారు గాజనవేణ మల్లమ్మ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని, నష్టపరిహారం 20 లక్షలు రూపాయలు ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ గారు వచ్చి సాయంత్రం నాలుగు గంటలకు చర్చలు జరిపి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నుండి ఎం. రామా చారీ, కిషన్ నాయక్, గుంజ రమణ, రామలక్ష్మి, రేణికుంట్ల సారయ్య,పాముకుంట్ల సునీత, బోయిని రవీందర్, తోటపెల్లి శేఖర్,శోభన్, మద్దికుంట శ్రీకాంత్, కావటి సాగర్, ఓర్సు రమాదేవి, కౌసల్య, టిఆర్ఎస్ అనుబంధ యూనియన్ నుండి వేల్పుల రాయమల్లు, రొడ్డ రాజేందర్ రమేష్,రూప,రవి, నర్సయ్య, పద్మ, లత, ముంతాజ్ లతోపాటు సుమారు 400 మంది కార్మికులు ఈ మెరుపు సమ్మెలో పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామదీపికలు నిరంతర నిరవధిక సమ్మె

-నేటికి 4వ రోజుకు చేరిన శాంతియుత నిరవధిక సమ్మె
-సమ్మెను మరింత ఉధృతం చేస్తామని నేడు విఏవోలు ప్రకటన
-సంఘీభావంగా పలు రాజకీయ పార్టీలు మద్దతు

తల్లాడ మే 25, సామాజిక తెలంగాణ న్యూస్.

గ్రామ అభివృద్ధిలో పాటుపడే గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న గ్రామీణ మహిళల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న మహిళలను చైతన్యవంతం చేసే డ్వాక్రా సంఘాల గ్రామ దీపికల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత నాలుగు రోజుల నుంచి నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్న.దీక్షా శిబిరాన్ని తల్లాడ పట్టణంలో సోమవారం తెలుగుదేశం,పలు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. సమ్మెకు సంఘీభావం ప్రకటించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న గ్రామ దీపికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యపు వైఖరిని అవలంబిస్తుందని వేతనాలు పెంచకపోవడంతో పాటు శ్రమదోపిడికి గురిచేస్తున్నారని వారి శ్రమని దోసుకుంటున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరమైన విఏవోల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల దశల వారి నిరసనలు ఉధృతం అవుతాయని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో వేలాదిమంది గ్రామ దీపికలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మూడు రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇవ్వలేకపోవటం వారి శ్రమని గుర్తించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచాలని,హెల్త్ పాలసీలు అమలు చేయాలని,సీనియారిటీ ప్రాతిపదిక మీద సీనియర్ గ్రామ దీపికలను సీసీలుగా గుర్తించాలని, హెచ్ఆర్సీ పాలసీని అమలు చేయాలని ,గౌరవ వేతనం కాకుండా వారికి కనీస వేతనం 20 వేలు మంజూరు చేయాలని,గ్రామ దీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామ దీపికల యొక్క సమస్యలు పరిష్కరించేంతవరకు తమ న్యాయమైన డిమాండ్లను అమలు అయ్యేంతవరకు ఉద్యమించాలని ఆ ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతును సంఘీభావాన్ని తెలియజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు, రెడ్డిగూడెం సర్పంచ్ మోదుగు తిరుమలరావు, అంబేద్కర్ నగర్ ఉప సర్పంచ్ మర్సకట్ల బాబు, రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ పైడిపల్లి రవి,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు,టిడిపి యువజన సెల్ నాయకులు నారపోగు ప్రసాద్ బాబు,గ్రామ దీపికల మండల అధ్యక్షురాలు డి. సుజాత,ప్రధాన కార్యదర్శి భాను శ్రీ,,కోశాధికారి సిహెచ్.కళావతి ఉపాధ్యక్షురాలు,కే. విజయలక్ష్మి సహాయ కార్యదర్శి ఎన్. అనసూయ,పి.నాగ ప్రసన్న,కె.వెంకట కృష్ణమ్మ,ఆమని, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలు నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత

ఆర్మూర్,మే 25 (సామాజిక తెలంగాణ):

ఆర్మూర్ పట్టణంలోని ఉద్యోగుల విశ్రాంతి భవనంలో విశ్రాంత ఉద్యోగులకు అగ్నిమాపక సిబ్బంది "అగ్ని ప్రమాదాలు-నివారణ చర్యల గురించి సదస్సు" కార్యక్రమాన్ని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, కార్యదర్శి జ్ఞానేశ్వర్,ఆర్థిక కార్యదర్శి నవజీవన్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఫైర్ హెడ్ కానిస్టేబుల్ యు.సురేష్, ఫైర్ ఫైటర్స్ విజయేందర్,శ్రావణ్ గౌడ్ లు పాల్గొన్నారు.ఫైర్ హెడ్ కానిస్టేబుల్ యు. సురేష్ మాట్లాడుతూ చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని, విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా ఉపయోగించాలని, వెలిగించిన దీపాలు,గ్యాస్ స్టవ్ లను నిర్లక్ష్యంగా వదిలివేయకూడదని, అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని ,ప్రమాద సమయాలలో ప్రశాంతంగా వ్యవహరించి వెంటనే సహాయక సేవలకు సమాచారం అందజేయాలన్నారు. "జాగ్రత్తే ప్రాణ రక్షణ" అనే భావంతో అప్రమత్తంగా

ఉంటే అగ్ని ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చు అన్నారు.ఈ సందర్భంగా యు. సురేష్ ఫైర్ హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ఎప్పుడు ఎక్కడ అగ్నిప్రమాదం సంభవించినా 101 లేదా ఆర్మూర్ అగ్నిమాపక కేంద్రం 8712699228 కు ఫోన్ చేసి ఎక్కడ జరిగిందో తగిన సమాచారం తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు,ఫైర్ సిబ్బంది యు.సురేష్,విజయేందర్ శ్రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లా గ్రామ గ్రామాన జనసేనపార్టీ బలోపేతం దిశగా కదులుతున్న జనసైనికులు



మక్తల్ మే 25 (సామాజిక తెలంగాణ)

తెలంగాణ రాష్ట్ర జనసేనపార్టీ యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యుల డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గూడెబల్లూర్ గ్రామం లో స్థానిక శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి దేవాలయం లో గూడెబల్లూర్ గ్రామ జనసేనపార్టీ నాయకులు గడిపేప్ ఆంజనేయులు ఆధ్వర్యం లో నారాయణపేట జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం దిశగా జనసైనికుల ఆత్మీయ సమ్మేళనశీ జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ జనసేనపార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు ఈ కార్యక్రమం లో స్థానిక గ్రామ యువకులు పెద్దలు వివిధ పార్టీ నాయకులు స్వచందంగా పార్టీ లో చేరారు వారికి మక్తల్ నియోజక వర్గశీ పిఓసి డాక్టర్ మణికంఠ గౌడ్ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలతో గ్రామ గ్రామాన జనసేన పార్టీ బలోపేతం కావాలంటే యువత ముందుకు రావాలి క్రమశిక్షణ, సేవాభావం ప్రజల సమస్యలపై అవగాహనతో పార్టీ సిద్ధాంతాలను బూత్ స్థాయి వరకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత పవన్ కళ్యాణ్ గారు ఎప్పటి నుంచో సమాజ సేవ పారదర్శక రాజకీయాలు యువతకు అవకాశాలు, రైతుల సంక్షేమం మహిళల భద్రత నిరుద్యోగ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై పోరాటం చేస్తున్నారు కావున మనం కూడా ఆయన అడుగుజాడలో నడుస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు ఈ రోజు కొత్తగ చేరినవారు బొంబాయి రామచందర్ బుడ్డపోల రాహుల్ పి వెంకటేష్,జి రవి చెట్టే నారాయణ బాలకృష్ణ బొల్ల నర్సిములు చంద్రప్ప, బి సుమంత్ బుడ్డపోల లక్ష్మణ్ వి మారెప్ప హిందూపూర్ తాయప్ప,జే నగేష్,బాలప్ప మరియు ఆంజనేయులు తదితరులు పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమం లో మక్తల్ నియోజకవర్గ జనసైనికులు ఎండి షోఫి రమేష్ హనుమంతు రామన్ గౌడ్ గౌడి బాల్ రాజ్ రెడ్డి బాదేపల్లి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

శెట్టి పెళ్లి ఎస్టీ, బీసీ కాలనీల్లో తీరిన మంచినీటి కష్టాలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 25,(సామాజిక తెలంగాణ),:

జైపూర్ మండల్ శెట్టిపల్లి గ్రామంలోని ఎస్టీ, బీసీ కాలనీల్లో కొన్ని సంవత్సరాలుగా వేధిస్తున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. పాడైపోయిన మంచినీటి బోరును మరమ్మతు చేయించి, నూతన విద్యుత్ మోటారును అమర్చడంతో కాలనీ వాసులకు తాగునీరు అందుతోంది. ఈ సందర్భంగా సర్పంచ్ జాగటి సరస్వతి గోపాల్ మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే మా ప్రథమ కర్తవ్యం. ఇకపై కాలనీల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తాం అని తెలిపారు.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నీటి సమస్య తీరడంతో ఎస్టీ, బీసీ కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోండ్ల భీమయ్య, వార్డు సభ్యులు జంబూల మల్లేష్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

శ్రవణనందకరంగా కొనసాగుతున్న శ్రీమద్భాగవత్ కథ

జహీరాబాద్, సామాజిక తెలంగాణ ప్రతినిధి, మే 25:

జహీరాబాద్ పట్టణంలోని శ్రీ వాసవి కల్యాణ మంటపంలో శ్రీ ఆశిష్ కృష్ణ శాస్త్రి మహారాజ్ శ్రీధాం, బృందావనం వారి ద్వారా శ్రీమద్భాగవత్ కథా ప్రవచనం శ్రవణనందకరంగా కొనసాగుతుంది. ఆదివారం సాయంత్రం ప్రారంభమైన కథా ప్రవచనంలో మొదటి రోజు శ్రీమద్భాగవత్ వాంగ్మయం గురించి వివరిస్తూ మొదటి స్కంధం పై అనుగ్రహ భాషణం చేశారు. నిత్య యజమానులైన పట్టణానికి చెందిన వ్యాపార వేత్తలు కల్వ మోహన్, నీలా నాగేష్, కొబ్బాజీ మురళి, కొబ్బాజీ రవి, అజయ్ దత్, ప్రేమసింగ్ రాథోడ్, అనిత శాస్త్రి, గిరిధర్ లాల్ జాజు, ముప్పిడి సాయిరాం, బుల్లెట్ రాజు లు భాగవతం గ్రంథాన్ని పూజించి ఆరతి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రవచన కర్త ఆశిష్ కృష్ణ శాస్త్రి మహారాజ్ ను ఘనంగా సత్కరిస్తూ అధిక మాసంలో భగవత్ కథా శ్రవణం ద్వారా పునీతులమయ్యామన్నారు. అంతకుముందు స్థానిక హనుమాన్ మందిరం నుండి 108 కలశాలతో సంకీర్తన చేస్తూ భవ్యమైన శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక హరేకృష్ణ మూమెంట్ బృందం తో పాటు, ఏకాదశి భజన మండలి, వివిధ ధార్మిక సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మండలంలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు

జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు పచ్చి ఎరువుగా ఉపయోగపడే జీలుగ విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందుబాటులోకి తెచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పొలాల్లో జీలుగ సాగు చేసి నేల ఆరోగ్యాన్ని, భూసార నాణ్యతను మెరుగుపరుచుకోవాలని కోరారు.ఒక్కో విత్తనాల బ్యాగ్ ధరను రూ.2,452.50 గా నిర్ణయించినట్లు వెల్లడించారు.జీలుగ పంటను పచ్చి ఎరువుగా నేలలో కలిపి దున్నడం వల్ల నేల సారవంతం కావడమే కాకుండా,సేంద్రీయ పదార్థం పెరిగి తదుపరి పంటలకు అవసరమైన పోషకాలు పుష్కలంగా లభిస్తాయని వివరించారు. ఈ విత్తనాలు ఇబ్రహీంపట్నంలోని పీఏసీఎస్ (PACS),ఏఆర్ఎస్కే (ARSK) కేంద్రాలతో పాటు గోదూర్ మరియు డబ్బా గ్రామాల్లోని డీసీఎంఎస్ (DCMS) విక్రయ కేంద్రాల్లో లభిస్తాయన్నారు.విత్తనాలు కావాల్సిన రైతులు తమ ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను వెంట తెచ్చుకొని సంబంధిత విక్రయ కేంద్రాల్లో సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ సూచించారు.

గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం

జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

మెట్‌పల్లి:పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు,బాలింతలకు సోమవారం ఆరోగ్య పరీక్షలు మరియు పౌష్టికాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీడీపీఓ మన్నెమ్మ,అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు ప్రతిభ మరియు పట్టణ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా గర్భిణీలు,బాలింతల ఆరోగ్య పరిస్థితులను నిశితంగా పరిశీలించి తగిన వైద్య సలహాలు అందించారు.అనంతరం జాతీయ పౌష్టికాహార మిషన్ (పోషణ అభియాన్)పై అవగాహన కల్పిస్తూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు.తల్లి మరియు శిశువుల ఆరోగ్య సంరక్షణలో పౌష్టికాహారం పాత్ర కీలకమని అధికారులు వివరించారు.ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రంలో నూతన వధూవరుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టిక విలువలు గల వంటకాల తయారీపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించడం అందరినీ ఆకట్టుకుంది .సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగు పడుతుందని అధికారులు స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు

సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ అధ్యక్షతన

-వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం.

-పంటల వ్యర్థాలు,వరి కొయ్యలను కాల్చవద్దని సూచన

తల్లాడ మే 25, సామాజిక తెలంగాణ న్యూస్ ...

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ వారి నేతృత్వంలో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని, సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, భూసారాన్ని పెంచుకోవాలని, అవసరం మేరకే రసాయనాలను వాడాలని,సేంద్రియ వ్యవసాయం చేసుకోవాలని,నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ నీటి ఆదా చర్యలను చేపట్టాలని సూచించారు. అనంతరం ఏవో తాజుద్దీన్ మాట్లాడుతూ అదేవిధంగా పంట మార్పిడి పద్ధతులను అనుసరించి అధిక ఆదాయాన్ని పొందాలని మరియు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను మాత్రమే సాగు చేయాలని వరి కొయ్యలు మరియు మొక్క జొన్న పంట అవశేషాలని తగలబెట్టకుండా భూమిలో కలియదున్నుకోవాలని రైతులు వరి కొయ్యలను కాల్చడం వలన కలిగే నష్టాలను రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్. ఏవో తాజుద్దీన్, పంచాయతీ సెక్రెటరీ కె. వెంకటేశ్వరావు, ఏఈఓ హసీనా బేగం,రైతులు కిలారు వెంకటేశ్వరరావు, పిల్లలమర్రి నరసింహారావు, నరసింహారావు నాగేశ్వరరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్.ఐ సతీష్ ని సన్మానించిన సీనియర్ పాత్రికేయులు

నాగార్జునసాగర్ మే 25 సామాజిక తెలంగాణ

నాగార్జునసాగర్ విజయపురి పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్.ఐగా సతీష్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగానాగార్జునసాగర్‌కు చెందిన సీనియర్ పాత్రికేయులు కుకుడాల మల్లికార్జునరావు, శ్యాంకుమార్, అప్పారావులు సోమవారము ఎస్.ఐ ని మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎస్.ఐ సతీష్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్.ఐ మాట్లాడుతూ నాగార్జునసాగర్ లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీడియా సహకారంతో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫోక్సో చట్టం గురించి అవగాహన కార్యక్రమం

మక్తల్ 25 మే (సామాజిక తెలంగాణ)

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలమేరకు నారాయణ పేట్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రం లోని ప్రతి గ్రామము కుటుంబం లోని ప్రతి పౌరునికి న్యాయం జరిగేటట్లు అందరికి చట్టం పై అవగాహన కల్పించుటకొరకు నారాయణ పేట్ జిల్లా అధికార సంస్థ ఆధ్వర్యంలో జి నారాయణ. పిఎల్వి మంథన్ గోడ్ గ్రామము మక్తల్ మండలం నారాయణ పేట్ జిల్లా నందు న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ఉపాధి హామీ పనికి వచ్చిన వారికీ సురక్షిత్ బచ్పన్ సురక్షిత్ భవిష్య (బంగారు బాల్యము బంగారు భవిషత్తు) ఫోక్సో చట్టం బాల్య వివాహల గురించి అవగాహనా కల్పించటం జరిగినది ఇట్టి కార్యక్రమములో మంతన్ గౌడ్ సర్పంచ్ రాజేందర్ గౌడ్ గారు అచ్యుత నంద్ పంచాయతీ కార్యదర్శి లలిత టెక్నికల్ అసిస్టెంట్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

నవనాథ పురం కార్యవర్గాని సన్మానించిన ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్

ఆర్మూర్,మే 25 (సామాజిక తెలంగాణ):
ఆర్మూర్ లోని నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగామోహన్,కార్యదర్శి మ్యాకల దినేష్, ఉపాధ్యక్షుడు శికారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు సాత్ పుతే శ్రీనివాస్,కోశాధికారి తొగర్ల రాజేందర్,సలహాదారుడు బారడ్ గణేష్,కార్యవర్గ సభ్యుడు తమ్మి వినోద్ లకు ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్,సీఏ ఈరవత్రి రాజశేఖర్ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.ఆర్మూర్ లోని ఈఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం సన్మానం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

స్థానిక నాయకులకే పట్టం కట్టండి..
వచ్చే శాసనసభ ఎన్నికలలో స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్న వారికే ఓట్లు వేసి పట్టం కట్టాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ చెప్పారు. గెలుపొందిన తర్వాత స్థానికంగా ఉండక పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.ఫోన్ల ద్వారా సమస్యలు వినే నాయకులు అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఫోన్ లో సమస్యలు వినే నాయకులు ఎక్కువయ్యారని ఎద్దేవా చేశారు.అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా పరిష్కరించే స్థానిక నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన కోరారు.ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిది కాబట్టి దాన్ని ప్రజలందరూ సక్రమంగా సద్వినియోగం చేసుకొని తమకు అందుబాటులో ఉండే సరైన నాయకున్ని ఎన్నుకోవాలని ఆయన కోరారు. నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రాంప్రసాద్,కొండి , మానేటి లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి తీవ్రంగా నష్ట పోయిన నిరుపేద మహిళ

జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 25
మొగుడంపల్లి మండలం గుడుపల్లి గ్రామంలో ఈ రోజు కురిసిన అకాల వర్షానికి గాలికి పరిగి స్వరూప అనే నిరుపేద మహిళ ఇంటి పై రేకులు ఎగిరిపోయి గోడ కూలి వర్షానికి ఇంట్లో ఉన్న సామాన్లు,వంట సామాగ్రి, పప్పు ధాన్యాలు అన్ని పూర్తిగా పాడై తీవ్ర నష్టం జరిగింది కావున ఈ నిరుపేద మహిళను ప్రభుత్వం ఆదుకోవాలని విజఙప్తి

ఉపాధి హామీ కూలీలతో షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించిన

-పరిగి షీ టీం ఇంచార్జ్ నర్సింలు

సామాజిక తెలంగాణ దోమ మండలం మే25
వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఆదేశాల మేరకు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోత్కూర్ గ్రామ శివారులో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇన్‌చార్జ్ నర్సిములు సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, డయల్--100, షీ టీం హెల్ప్‌లైన్--181, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలు (1930 హెల్ప్‌లైన్) వంటి అంశాలపై గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామ రైతులు, షీ టీం సభ్యురాలు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై (ఏఐవైఎఫ్ సిపిఐ) ఆధ్వర్యంలో దున్నపోతుకు వినతి పత్రం అందజేసి వినూత్న నిరసన

మక్తల్ మే 25 (సామాజిక తెలంగాణ)
పెట్రోల్ డీజిల్ ధరల మంటల్లో కేంద్ర ప్రభుత్వం కాలక తప్పదు ఎం డి కుతుబ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మోడీ సర్కార్ అవిశ్రాంతంగా పెంచుతున్న పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యవసర వస్తువుల ధరల పెంపు ప్రజా నిరసన జ్వాలల్లో ప్రభుత్వం కాలిపోక తప్పదు అని (ఏఐవైఎఫ్)జిల్లా కార్యదర్శి ఎం డి కుతుబ్ తీవ్రంగా హెచ్చరించారు సోమవారం అమరచింత మండల పరిధిలోని కొంకనివానిపల్లి గ్రామంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పది రోజుల్లోనే నాలుగు సార్లు అడ్డు అదుపు లేకుండా పెంచుతున్న పెట్రోల్ డీజిల్ వంటగ్యాను ధరలపై ప్రజలపై పడుతున్న భారాలను నిరసిస్తూ (ఏఐవైఎఫ్ సిపిఐ) ఆధ్వర్యంలో వినూత్నంగా దున్నపోతుకు వినతి పత్రాన్ని అందజేసి నిరసన చేపట్టారు ఈ సందర్భంగా ఎం డి కుతూబ్ మాట్లాడుతూ యుద్ధం పేరుతో చమురు నిక్షేపాల కార్పొరేట్ మాఫియాకు సంపద దోచి పెట్టేందుకే పది రోజుల్లోనే పెట్రోల్ డీజిల్ ధరలు నాలుగు సార్లు ఎనిమిది రూపాయలు పెంచుకుంటూ పోతున్నారని మండిపడ్డారు తాజాగా ఈరోజు అర్ధరాత్రి పెట్రోలు 2.88 పైసలకు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు ఐదు

రాష్ట్రాల ఎన్నికల ముందు భారత్ అభివృద్ధి వైపు దూసుకుపోతుందని తప్పుడు ప్రచారం చేసి ఎన్నికలు ముగిసిన మరొక క్షణమే ప్రజలపై ధరాఘాతాలు మోపుతున్నారని అన్నారు మోడీ పాలనలో సామాన్యులు మధ్యతరగతి ప్రజలు జీవించలేని దుస్థితి నెలకొంటుందని ధ్వజమెత్తారు ధరల నియంత్రణ చట్టం కేవలం కాగితాలకే పరిమితం చేశారని అన్నారు పెంచిన ధరలు తగ్గించకపోతే కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి గొల్ల అంజి సిపిఐ నాయకులు రాంరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఏఐవైఎఫ్ నాయకులు శ్రీను కురుమన్న రాజు తదితరులు పాల్గొన్నారు

జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహణ

నల్గొండ బ్యూరో మే 25 సామాజిక తెలంగాణ.
ప్రజల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా
నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఫూలా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది బాధితులు తమ సమస్యలు, భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, సివిల్ మరియు క్రిమినల్ అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ వినిపించారు.ప్రతి ఫిర్యాదును ఓర్పుతో విన్న ఎస్పీ , బాధితులకు చట్టపరంగా న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, బాధితులకు వేగవంతమైన పరిష్కారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెరగాలంటే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని పారదర్శకంగా విచారణ జరపాలని అన్నారు. బాధితులు పోలీస్ స్టేషన్‌లకు వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను సానుభూతితో వినాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో సమగ్రంగా విచారించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

వివో బిల్డింగ్ కు శంఖు స్థాపన చేసిన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్

-సమిష్టిగా పనిచేసి గ్రామ ప్రగతికి బాటలు వేద్దాం-సర్పంచ్ ప్రభాకర్.
-కార్యక్రమంలో పాల్గొన్న పలువురు స్థానిక నాయకులు.

తల్లాడ మే 25, సామాజిక తెలంగాణ న్యూస్...
గ్రామీణాభివృద్ధిలో, ముఖ్యంగా మహిళా సాధికారత అత్యంత కీలకమైనవి.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించిన నేపథ్యంలో ఈ భవనాల ప్రాధాన్యత మరింత పెరిగింది. మహిళా సంఘాలకు శాశ్వత వేదిక గ్రామాల్లోని పొదుపు సంఘాలు విలేజ్ ఆర్గనైజేషన్ల ప్రతినిధులు సమావేశం కావడానికి వివో బిల్డింగుల నిర్మాణ ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. అనంతరం ఆయన మరికొన్ని విషయాలు ప్రజలతో పంచుకున్నారు.నేను పంచాయతీ సర్పంచ్ గా ఛార్జ్ తీసుకున్న తర్వాత తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,మా ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావుల సలహాలు ,సూచనలతో గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న నేను, మా ఉప సర్పంచ్ కె.వి, మా పాలకవర్గం ఎక్కడ వారం ఆక్కడే యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించేందుకు ఎంతో కృషి చేస్తున్నామని ఆయన తెలియజేశారు. నేనేమైనా విషయంపై మా పాలకవర్గానికి సూచన చేస్తే తు.చ తప్పకుండా ప్రజా ప్రయోజనార్థం వారు సమర్థవంతంగా పనిచేస్తున్నారని. ఈరోజు గ్రామంలో అనతి కాలంలోనే ఎన్నో సమస్యలు పరిష్కారం చేసే దిశగా ప్రయాణం కొనసాగించామని సందర్భంగా ఆయన గుర్తు చేశారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పంచాయతీ బోర్డ్ అడ్వైజింగ్ మెంబర్స్ బొమ్మగాని నాదం, పులి వెంకట నరసయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, నాయకులు గోవిందు శ్రీనివాసరావు(ట్రాక్టర్), వార్డు మెంబర్లు సూదా హనుమంతురావు, శ్రీలత,పొన్నం కృష్ణయ్య, ఆపతి వెంకట రామారావు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, సుంకర రోశయ్య, రాజారావు, గోవిందు సురేష్, పేరసాని నరసింహారావు, షేక్ మదర్ సాహెబ్,ఇన్నపల్లి శ్రీనివాసరావు ,కందుల నారాయణ,గోన వేలాద్రి, జానీ,సీసీ సాయమ్మ ,పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, గుమస్తా రమేష్, మల్టీపర్పస్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మే (25):

పదవ తరగతి పూర్తి చేసుకుని తమ జీవిత లక్ష్యం కోసం వివిధ వివిధ మార్గాలను ఎంచుకుని వెళ్లిన ఆనాటి విద్యార్థులు మళ్లీ 30 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. వనపర్తి జిల్లా ఏదుల మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని చిట్యాల శివారులో ఉన్న ఓ ఫంక్షన్ హాలులో ఒకే వేదికపై కలిశారు. 1995-96 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఒకే వేదికపై చేరి తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అంతేకాకుండా వారి గురువులను సైతం ఆహ్వానించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. శాలువా, పూలమాలలతో గురువులను సత్కరించి బహుమతులు అందజేశారు.

వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి

-ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



సామాజిక తెలంగాణ వనపర్తి నియోజకవర్గం న్యూస్ ప్రతినిధి

పానగల్ మండలంలో వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దిలేటి - చిట్టెమ్మ గార్ల కుమార్తె నికిత -విజయ్ ల వివాహ కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరులు సుఖశాంతులతో, ఆనందంగా, ఐశ్వర్యాలతో నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గారి వెంట చందాపూర్ గ్రామ సర్పంచ్ మహేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మల్లయ్య. సత్యనారాయణ. కృష్ణయ్య. నరేందర్. మల్లయ్య,స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

- చైత్ర ఫౌండేషన్ యంగలి రామకృష్ణ గౌడ్

శాలిగౌరారం,మే 25, (సామాజిక తెలంగాణ):-

మండల పరిధిలోని ఇటుకుల పహాడ్ గ్రామానికి చెందిన యంగలి వెంకటయ్య ఆదివారం రాత్రి అకాల మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ సోమవారం వెంకటయ్య మృత దేహానికి పూల మాలతో నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం తన తండ్రిగారైన యంగలి అంజయ్య జ్ఞాపకార్థం వెంకటయ్య దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం గా కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఇంద్రకంటి సుమలత-శ్రీనివాస్,కాంచాని నాగరాజు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గణప సముద్రం రైతులను మాయమాటలతో ఏమార్చిన ఎం.ఎల్.ఏ

-మూడు ఏండ్ల కిందటే ఎకరానికి 11.50లక్షలు ఇచ్చేటట్లు ప్రభుత్వాన్ని ఒప్పించిన మాజీ మంత్రివర్యులు.

సామాజిక తెలంగాణ వనపర్తి మండలం న్యూస్ ప్రతినిధి.

అంతే పరిహారంమూడు ఏండ్ల తర్వాత ఇప్పించి తగుదున్నమా అంటూ జబ్బలు చర్చుకుంటూ ప్రకటనలు చేయడం మీకే చెల్లింది. ఎకరానికి 20లక్షలు ఇప్పిస్తామని ప్రగల్భాలు పలికిన మేఘా,సాయిచరణ్ బ్రదర్స్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి. ఘనపురం మండల కేంద్రానికి సాగునీళ్లు అందించే కల్పతరువు లాంటి రిజర్వాయర్ ఉండాలని తలంచి అపరభగీరథునిలా కృషి చేసిన ఘనత నిరంజన్ రెడ్డి కి దక్కుతుందని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. 600ఎకరాలు భూసేకరణ చేసి నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఎకరానికి 7లక్షల మాత్రమే ఇవ్వాల్సి ఉండగా నా రైతులు నష్టపోతారని ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఒప్పించి, మెప్పించి మూడు ఏండ్ల కిందటే 11.50లక్షలు ఇచ్చేటట్లుగా ఖరారు చేసిన రైతు పక్షపాతి అని నిరంజన్ రెడ్డి గారని అశోక్ కొనియాడారు. ఎన్నికల ముందు ఎం.ఎల్.ఏ అభ్యర్థి మేఘారెడ్డి,ఆయన అనుంగు ఆత్మీయ సోదరుడు ఇద్దరు అపూర్వ సహోదరులు ఓట్లు దండుకోవడానికి రైతుల దగ్గరకు వెళ్లి ఒక్క నెల ఆగండి ఎకరానికి 20లక్షలు ఇప్పిస్తామని ప్రగల్భాలు పలికి ఓట్లు దండుకుని మూడున్నరెండ్ల తర్వాత అచికబూచికలు చెప్పి అదే 12లక్షలు ఎకరానికి ఇప్పించి రైతులను దగా చేసిన దగాకోరులు అపూర్వ సహోదరులు అని అశోక్ ధ్వజమెత్తారు. సిగ్గు శరం ఉంటే ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకారానికి 20లక్షల నష్ట పరిహారం చెల్లించాలని అశోక్ రైతుల తరపున డిమాండ్ చేశార చేతకాకుంటే మాకు చేతకాదు మమ్మల్ని క్షమించండి అని రైతులకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని నందిమల్ల.అశోక్ డిమాండ్ చేశారు.శ్రీ

కొనసాగుతున్న గ్రామదీపికలు నిరంతర నిరవధిక సమ్మె

-నేటికి 4వ రోజుకు చేరిన శాంతియుత నిరవధిక సమ్మె...
-సమ్మెను మరింత ఉధృతం చేస్తామని నేడు విఏవోలు ప్రకటన..
-సంఘీభావంగా పలు రాజకీయ పార్టీలు మద్దతు...

తల్లాడ మే 25, సామాజిక తెలంగాణ న్యూస్...

గ్రామ అభివృద్ధిలో పాటుపడే గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న గ్రామీణ మహిళల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న మహిళలను చైతన్యవంతం చేసే డ్వాక్రా సంఘాల గ్రామ దీపికల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత నాలుగు రోజుల నుంచి నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్న.దీక్షా శిబిరాన్ని తల్లాడ పట్టణంలో సోమవారం తెలుగుదేశం,పలు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. సమ్మెకు సంఘీభావం ప్రకటించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న గ్రామ దీపికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యపు వైఖరిని అవలంబిస్తుందని వేతనాలు పెంచకపోవడంతో పాటు శ్రమదోపిడికి గురిచేస్తున్నారని వారి శ్రమని దోసుకుంటున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరమైన విఏవో ల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల దశల వారి నిరసనలు ఉధృతం అవుతాయని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో వేలాదిమంది గ్రామ దీపికలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మూడు రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇవ్వలేకపోవటం వారి శ్రమని గుర్తించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచాలని,హెల్త్ పాలసీలు అమలు చేయాలని,సీనియారిటీ ప్రాతిపదిక మీద సీనియర్ గ్రామ దీపికలను సీసీలుగా గుర్తించాలని,హెచ్ఆర్సీ పాలసీని అమలు చేయాలని,గౌరవ వేతనం కాకుండా వారికి కనీస వేతనం 20 వేలు మంజూరు చేయాలని,గ్రామ దీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామ దీపికల యొక్క సమస్యలు పరిష్కరించేంతవరకు తమ న్యాయమైన డిమాండ్లను అమలు అయ్యేంతవరకు ఉద్యమించాలని ఆ ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతును సంఘీభావాన్ని తెలియజేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు, రెడ్డిగూడెం సర్పంచ్ మోదుగు తిరుమలరావు, అంబేద్కర్ నగర్ ఉప సర్పంచ్ మర్సకట్ల బాబు, రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ పైడిపల్లి రవి,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు,టిడిపి యువజన సెల్ నాయకులు నారపోగు ప్రసాద్ బాబు,గ్రామ దీపికల మండల అధ్యక్షురాలు డి. సుజాత,ప్రధాన కార్యదర్శి భాను శ్రీ,,కోశాధికారి సిహెచ్.కళావతి ఉపాధ్యక్షురాలు,కే. విజయలక్ష్మి సహాయ కార్యదర్శి ఎన్. అనసూయ, పి. నాగ ప్రసన్న ,కె.వెంకట కృష్ణమ్మ, ఆమని, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షునిగా కాకునూరి మహేందర్



భువనగిరి మే 25 సామాజిక తెలంగాణ

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షునిగా భువనగిరి పట్టణానికి చెందిన కాకునూరి మహేందర్ నియమితులయ్యారు.ఈరోజు న్యూఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ జాతీయ,కార్యాలయం ఇందిరా భవన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం సదస్సులో,జాతీయ ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజ్ పాల్ గౌతమ్,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ కోఆర్డినేటర్ శ్రీ నాగరిగారి ప్రీతం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది. అలాగే,ఇందిరా భవన్ లో జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జాతీయ సమన్వ యకర్త శ్రీ కొప్పుల రాజు పదిహేను రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్న సదస్సులో యాదాద్రి భువనగిరి,జిల్లా పక్షాన పాల్గొనడం జరిగింది.తనను జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకరించిన జిల్లా మంత్రులు,ప్రభుత్వ విప్లు డిసిసి అధ్యక్షులు శ్రీ బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం కు జిల్లా సమన్వయకర్తమంజుల సూర్య కిరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు..నేటి నుండి యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగాన్ని బలోపేతం చేసి రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో ఎస్సీ విభాగం,పాత్ర ఉండే విధంగా పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు.

ఫుడ్ మేళా ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

భువనగిరి, మే 25 సామాజిక తెలంగాణ

99,రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళాశిశు ,వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సముదాయంలో నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో భాగంగా తొలి రోజు నిర్వహించిన ఫుడ్ మేళాను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం, భద్రత మరియు పోషకాహారంపై పలు సూచనలు చేశారు. అనంతరం మహిళా వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. మేళాలో తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు అందించేలా మహిళలు తయారు చేసిన వంటకాలను పరిశీలించి, వాటి తయారీ విధానం మరియు పోషక విలువల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. అనంతరం భువనగిరి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎనీమియా మరియు స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. ఈ పరీక్షలకు 25 మంది గర్భిణీలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, డీఆర్ఓ జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, డీఆర్డీఓ నాగిరెడ్డి, జిల్లా వైద్యాధికారి మనోహర్, సీడీపీవోలు వెంకటరమణ, శైలజ, స్వరాజ్యం, యామిని, మహిళా సాధికారత బృందం, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు మరియు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీదెవి పల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూపకర్తనే కెసిఆర్ : కొందుర్గ్ మాజి జడ్పీటిసీ (రంగ రెడ్డి జిల్లా షాద్ నగర్) బిఆర్ ఎస్ నాయకుడు రామకృష్ణ

-కాంగ్రెస్ నాయకులు గత బిఆర్ ఎస్ ప్రబుత్వం ఏం పని చెయ్యలేదు అన్నందుకు కాంగ్రెస్ నాయకులు చరిత్ర తెలుసుకొని మట్లాడితే మంచిది .

షాద్ నగర్ (సామాజిక తెలంగాణ)మే 25:
కెసిఆర్ గారు ఉద్యమ సమయంలో పాలమూరు రంగ రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (ఖ=ూ×ూ) తెలంగణా లొని పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గా చేయలని గుర్తించారు .సాగు నీరు ,త్రాగు నీరు పాలమూర్ (మహబూబ్ నగర్) ,రంగ రెడ్డి ,వికారబాద్ ప్రాంత ప్రజలకు అందించాలని కెసిఆర్ గారు రుపకల్పన చేసిన అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేశన్ ప్రాజెక్టు లక్ష్మిదేవి పల్లి ఇరిగేశన్ ప్రాజెక్టు కాంగ్రెస్ నాయకులు చరిత్ర తెలుసుకొని మట్లాడితే మంచిది నోటికి ఏది వస్తె అది మాట్లడటం కరెక్టు కదూ .

లక్ష్మిదేవి పల్లి లిఫ్ట్ ఇరిగేశన్ ప్రాజెక్టు శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి నీటిని :

1.ఎల్లూరు లిఫ్ట్ 1
2 .నార్లపూర్ :అంజన్న గిరి రీసర్వాయర్
3 .ఏదుల :వీరాంజనేయ రీసర్వాయర్
4 .వట్టెం :వెంకటాద్రి రీసర్వాయర్
5 .కరివేన :కురుమూర్తి రాయ రీసర్వాయర్
6 .ఉదండాపూర్

మొత్తం ప్రాజెక్టు 80 % పూర్తయింది ఎల్లూర్ నుండి కరివేన వరకు పనులు 80 %పుర్తి లక్ష్మిదేవి పల్లి ఇరిగేశన్అయినయి ,ఉదండాపూర్ లో కుడా భూ సేకరణ అయింది కొన్ని పనులు పుర్తి అయినాయి .కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే నార్లపూర్ పోదమా ఏదుల పోదమా వట్టెం పోదమాలి కరివేన పోదమా ఉదండ పూర్ పోదమా ఎక్కడ ఎం పనులు బిఆర్ ఎస్ ప్రబుత్వం చేసిందో చూద్దామా 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో లక్ష్మీదేవిపల్లి ఉంది అని గుర్తించలేని దద్దమ్మ ప్రబుత్వాలు మీవి .ఈ ప్రాంతం మీద పట్టున్న కెసిఆర్ గారు తెలంగాణ ఏర్పటు అయ్యక ఈ లక్ష్మిదేవిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభించి 35 ,200 కొట్ల అంచనాతో పరిపాలన అనుమతి ఇచ్చారు . 20 % శాతం పూర్తికాని ప్రాజెక్ట్ ని పూర్తి చేసి మిమ్మల్ని నమ్మి గెలిపించిన ప్రజలకు న్యాయం చేయలని డిమండ్ చేశారు . 20 % శాతం పూర్తికాని ప్రాజెక్ట్ కి భూ సెకరణ చెసి ,ప్రాజెక్టు పనులు పుర్తి చేసి శబాష్ అనిపించుకోండి కాని అవగహన లెకుండా ఈ ప్రాజెక్టు ఇప్పుడె మొదలు పెట్టాం అన్నట్లు ప్రజలను తప్పుదోవ పట్టించే పనులు మనుకోవాలని కొరారు . ప్రెస్ మీట్ లో పాల్గొన్న కొందుర్గ్ జడ్పీటిసీ తనయ్నుడు రామకృష్ణ గారు ,ఉమ్మెంత్యాల మాజి సర్పంచి నర్సిములు గారు ,చెరుకుపల్లి మాజి సర్పంచి ప్రేమ్ గారు ,తంగెళ్లపల్లి బిఆర్ ఎస్ లీడర్ పెరుమాల్ రెడ్డి గారు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

-హెచ్ఎం సంగీత

సామాజిక తెలంగాణ ప్రతినిధి రాజు మే 25
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాంపాడ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల వద్ద బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత మాట్లాడుతూ, ప్రతి బాలబాలికలు విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. గ్రామంలోని పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలకు పంపించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు.మరియు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, మచ్చేందర్, రాములు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌజన్య,రాజమల్లు, రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ మనోహర్ రావ్ ,మాజీ సర్పంచ్ కాశీనాథ్ రావు,ఫీల్డ్ అసిస్టెంట్ మొగులయ్య,గ్రామ ప్రముఖులు అఖిల్, విట్టల్, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

విజయ విహార్ జింకల పార్కులో అగ్నిప్రమాదం

-షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు
- రెండున్నర ఎకరాలు దహనం
- మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది

నాగార్జునసాగర్ మే 25 సామాజిక తెలంగాణ
నాగార్జునసాగర్‌లోని ప్రముఖ విజయ విహార్ అతిథి గృహ ప్రాంగణంలో ఉన్న జింకల పార్కులో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది,విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పార్కులోని సుమారు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో నిప్పు అంటుకుంది,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హఠాత్తుగా సంభవించిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జింకల పార్కులోని పొడి గడ్డికి మంటలు అంటుకున్నాయి. ఎండ తీవ్రతకు మంటలు వేగంగా వ్యాపించాయి.అయితే,ప్రమాదాన్ని గమనించిన విజయ విహార్ సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా సకాలంలో స్పందించారు.వెంటనే అందుబాటులో ఉన్న వనరులతో మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు,సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది కూడా తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని, శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు.సిబ్బంది,అగ్నిమాపక దళం సకాలంలో స్పందించడం వల్లే పెద్దగా ఆస్తి నష్టం జరగలేదని,పార్కులోని ఎలాంటి హాని కలగలేదని స్థానికులు తెలిపారు.

మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన 'ఐరన్ మ్యాన్' తులసిరెడ్డికి ఘన సన్మానం

కుత్బుల్లాపూర్ సామాజిక తెలంగాణ.
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ గ్రామానికి చెందిన ఐరన్ మ్యాన్ పల్పునూరి తులసిరెడ్డి ప్రపంచంలోనే ఎత్తయిన మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి స్వగ్రామమైన భౌరంపేట్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు మరియు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పల్పునూరి తులసిరెడ్డి ని శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. గ్రామానికి, ప్రాంతానికి తులసిరెడ్డి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిద్దెల యాదిరెడ్డి , పల్పునూరి పద్మారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (చింటు) , పల్పునూరి విష్ణువర్ధన్ రెడ్డి పల్పునూరి బల్వంత్ రెడ్డి , గుర్రాల శ్రీకాంత్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ

మందమర్రి మే 25: (సామాజిక తెలంగాణ):
వేసవికాలం నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో సోమవారం మందమర్రి మార్కెట్ ఏరియాకు చెందిన కడాలి శ్రీనివాసరావు కూతురు పుట్టినరోజు సందర్భంగా ఆంధ్ర బ్యాంక్ (యూనియన్) ఏటీఎం సమీపంలోని చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మహేందర్ మజ్జిగ పంపిణీ చేసి మాట్లాడారు.పుట్టిన రోజులను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంట్లో నుండి బయటికి రాకూడదని,ఎండలో ఎక్కువ సమయం ప్రయాణం చేయకూడదని, ఎక్కువగా ద్రవపదార్థాలు తీసుకోవాలని అన్నారు. శ్రీనివాస రావు కూతురు జన్మదినం సందర్భంగాప్రజలకు చల్లని మజ్జిగ అందించడం అభినంద నీయమన్నారు.ఈ కార్యక్రమంలో తాడికొండ లూథర్,మాదిరెడ్డి సుకుమార్ ,జమల్పురి నర్సోజి, శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.

రైతులు పండించిన పంటను ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకపోవడం బాధాకరం బిజెపి రాష్ట్ర నాయకులు

మే 25 మూసాపేట్ (సామాజిక తెలంగాణ)
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము రైతులను ఇబ్బంది పాలు చేస్తూ రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకపోవడం వారిని ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు బిజెపి రాష్ట్ర నాయకులు వికారాబాద్,సిద్దిపేట్,గజ్వేల్, జిల్లాల వ్యవసాయ మార్కెట్ లను, జిల్లాలోని గ్రామాలలో పర్యటించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రైతులను వారి సమస్యలను పరిష్కరించాలా చూస్తామని అంటున్నారు రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు

ప్రజలకు నీళ్లు ఇవ్వండి లేకపోతే మీ కుర్చీలు వదలండి మాజీ కార్పొరేటర్ నామానా శేషు కుమారి

మే 25 ఎస్ఆర్ నగర్ (సామాజిక తెలంగాణ)
బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత 10 సంవత్సరాలు లేని నీటి ఎద్దడి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు వచ్చిందని జలమండలి అధికారులను నిలదీసిన మాజీ కార్పొరేటర్ నా మన శేషు కుమారి సోమవారం ఎస్ ఆర్ నగర్ లో జలమండలి కార్యాలయంలో వందలాది మంది కాలనీవాసులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజలు నీటి ఎద్దడిని తట్టుకోలేక ఎంతో ఇబ్బంది పడుతున్నారని వారికి సరైన న్యాయం జలమండ అధికారులు చేయలేకపోతున్నారని వాపోయారు వెంటనే మా నీళ్లు మాకు ఇవ్వండి అంటూ నినాదాలు చేశారు ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ ఖాళీ బకెట్లు పెట్టుకొని నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, కూతురు నరసింహ, గులాబ్ సింగ్ రాజ్ పురోహిత్, ప్రవీణ్ రెడ్డి, ఉత్తంకుమార్,బలరాం, సుమిత్ సింగ్, ప్రదీప్ గౌడ్, జితేందర్, రాశుల వినోద్, కుమార్ ప్రకాష్ గౌడ్ ,దర్శన్ సింగ్, రాజు ముదిరాజ్, హరి సింగ్ ,గోపి లాల్ చౌహాన్ ,లలిత చౌహాన్, రాము గౌడ్, గొలుసుల సత్యనారాయణ, మరియు టిఆర్ఎస్ బాధితుల నాయకులు పాల్గొన్నారు

సేవా సంస్థల ఆధ్వర్యంలో దివ్యాంగ వితంతువుకు జీవనాధారం అయిన కిరాణా షాపు ప్రారంభం

జవహర్‌నగర్ సామాజిక తెలంగాణ.
సామాజిక సేవలో ముందుండే సుఖినోభవంతు ట్రస్ట్ మరియు పవన్ బాబు మోహన్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ సేవా తత్వాన్ని చాటుకున్నాయి. జవహర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని చంద్రపురి కాలనీ, బాలాజీనగర్‌లో ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న నిరుపేద దివ్యాంగ వితంతువు వరలక్ష్మికి స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో కిరాణా షాపును ఏర్పాటు చేసి సోమవారం ప్రారంభించారు. సుఖినోభవంతు ట్రస్ట్ చైర్మన్ రత్నప్రభ, పవన్ బాబు మోహన్ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ భాను రెడ్డిలు కలిసి సుమారు రూ.20 వేల విలువైన కిరాణా సామగ్రిని అందించి వరలక్ష్మి స్వయంగా ఉపాధి పొందేలా సహకరించారు. ఈ విషయాన్ని వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మెరుగు శివకృష్ణ ట్రస్ట్ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి సహాయం అందించారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి కిరాణా షాపును ప్రారంభించారు. గతంలో కూడా ఈ ట్రస్ట్‌లు పేదలకు కుట్టుమిషన్లు, రైస్ బ్యాగులు, వికలాంగులకు వీల్‌చైర్లు, విద్యార్థులకు పుస్తకాలు అందించడంతో పాటు నిరుపేద కుటుంబాల వివాహాలకు పుస్తెమట్టలు, దశదిన కర్మలకు అవసరమైన నిత్యావసర వస్తువులు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. తనకు ఉపాధి కల్పించి ఆత్మవిశ్వాసాన్ని నింపిన మెరుగు శివకృష్ణ, రత్నప్రభ, భాను రెడ్డిలకు వరలక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుఖినోభవంతు ట్రస్ట్ సభ్యులు సత్యవతి, వెంకటరమణ, సీనియర్ జర్నలిస్టు, బలగం టీవీ సీఈవో విజయ్ కుమార్, స్టార్ట్ న్యూస్ టీవీ9 రఘు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు .బండి రమేష్ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రిని కలిసిన రమేష్ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా రమేష్ సీఎం రేవంత్ కి పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. తనపై విశ్వాసముంచి కార్పొరేషన్ చైర్మన్ గా తనను నియమించినందుకు సీఎం కి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం రేవంత్ రమేష్ ను అభినందించారు. రాష్ట్రంలోని కమ్మసంఘాలన్నింటిని ఏక తాటిపైకి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. ఇచ్చిన పదవికి గౌరవం పెరిగేలా వన్నె తెచ్చేలా వ్యవహరించాలని కార్పొరేషన్ ద్వారా సంఘంలోని పేదల అభివృద్ధికి వారిలో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అటు కార్యకర్తలను ఇటు కార్పొరేషన్ కు చెందిన ఆయాసంఘాలను, సభ్యులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలని సీఎం సూచించినట్లు రమేష్ కి ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డిప్యూటీ చైర్మన్ పరుచూరి మురళి తదితరులు పాల్గొన్నారు

ముస్లిం మైనార్టీ విభాగానికి నియామక పత్రాలు అందజేసిన మద్దిశెట్టి

సామాజిక తెలంగాణ మే 25

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీ విభాగానికి చెందిన నాయకులకు ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్సీపీ తరఫున నియామక పత్రాలను పార్టీ ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు అందజేశారు. జిల్లా అధ్యక్షురాలు పఠాన్ మున్ని ఆధ్వర్యంలో షేక్ సైదాబి, షేక్ నాగుల్, షేక్ మీరాబి, షేక్ గౌసియా తదితరులకు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఇబ్రహీంపట్నం, మైలవరం, నందిగామ, చందర్లపాడు, గంపలగూడెం, తిరువూరు, ఊటుకూరు, కొండపల్లి, ఎర్రుపాలెం, విజయవాడ, మంగళగిరి, కంచికచర్ల, భవానిపురం కలిపి 13 మండలాల్లో కమిటీలు పూర్తి చేసిన ముస్లిం మైనార్టీ టీంను మద్దిశెట్టి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కూరపాటి నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో తేనేటి ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

గోగ్య నాయక్ తండా యూత్ అధ్యక్షుడు బిఆర్ఎస్ పార్టీలోకి చేరేందుకు రంగం సిద్ధం

సామాజిక తెలంగాణ దోమ మండలం మే25

చౌడపూర్ మండల పరిధిలోని గోగ్య నాయక్ తండాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. తండా యూత్ అధ్యక్షుడు శ్రీను చవాన్ అతి త్వరలో సుమారు 200 మంది యువకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. తెలంగాణ అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల పురోగతి, యువత భవిష్యత్తు కోసం బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తండా ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే యువ నాయకుడిగా శ్రీను చవాన్‌కు మంచి గుర్తింపు ఉంది. ఆయన వెంట భారీ సంఖ్యలో యువత పార్టీ తీర్థం పుచ్చుకోవడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. శ్రీను చవాన్‌తో పాటు సుమారు 200 మంది అనుచరులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం ద్వారా పార్టీకి మరింత బలం చేకూరుతుందని స్థానిక రాజకీయ సమీకరణాల్లో కొత్త మార్పులకు ఇది నాంది కావచ్చని మండల రాజకీయ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

మళ్లీ భారీగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు

కూకట్పల్లి సామాజిక తెలంగాణ

దేశవ్యాప్తంగా మరోసా రి భారీగా పెట్రోల్, డీజిల్,ధరలు పెరిగాయి,ఇదిలా ఉండగా దేశంలో ఇంధన ధరలు పెరగ డం ఇది నాలుగో సారి.. తొలిసారి పెట్రోల్‌రూ.3 పెంచిన ప్రభుత్వం ఆ తర్వాత రూ..87 పైసలు పెంచింది, ఇవ్వాళ మరోసారి చమురు ధరలు పెంచింది, పెంచిన ధరల వివ రాల ప్రకారం లీటర్ పెట్రోల్ పై రూ.2.84 డీజిల్ పై రూ"2.86 చొప్పున ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెంచాయి, పెంచిన ఈ ధరలు ఈరోజు ఉదయం 6 గంటల నుంచి అమలులోకి వచ్చినట్లు తెలుస్తుంది..ఇప్పటికే మూడు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన విషయం పాఠకులకు తెలిసింది, సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావా న్ని చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం



పశ్చిమాసియాలో నడుస్తున్న యుద్ధ వాతావరణం కారణం గా ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20% చమురు రవాణా జరిగే స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ మార్గం గుండా రవాణా నిలిచిపోవడంతో చమురు సరఫరా ఆగిపోయింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధరలు భారీగా పెరిగాయి. బ్యారెల్ ధర వి100 మార్కును దాటిపోవ డంతో భారత్‌లో ఇంధన ధరలను పెంచక తప్పలేదు. అయితే అంతర్జాతీ యంగా ముడిచమురు ధరలు పెరిగినప్పటికీ, దేశీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు గత కొన్ని వారాలుగా సామాన్యులపై భారం పడకుండా ధరలను స్థిరంగా ఉంచాయి. దీనివల్ల ఆ కంపెనీలు దాదాపు రూ.1000 కోట్ల భారం పడుతుం దని ప్రభుత్వం చెప్పుకొచ్చింది. ఈ నష్టాలను భర్తీ చేసుకు నేందుకే మళ్ళీ ధరల ను పెంచుతున్నట్టు కేంద్రం పేర్కొంది.

పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి

-బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

సామాజిక తెలంగాణ హైదరాబాద్ మే 25

విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అలాగే పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కోశాధికారి వనం సత్యనారాయణ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బీసీలకు మినహాయింపు ఇవ్వాలని, సుప్రీంకోర్టు

మరియు హైకోర్టు జడ్జి ల నియామకంలో బీసీలకు జనాభా ప్రాతిపదికగా ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రంలో బీసీలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ అట్టి విషయాన్ని ప్రభుత్వం పెడ చెవిన పెడుతున్నదని అందువల్ల రాష్ట్రానికి చెందిన బిజెపి పార్టీలోని బిసి నేతలు కేంద్ర పై ఒత్తిడి తెచ్చి కేంద్రంలో బీసీలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ సాధించుకునేలా గట్టి ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించి బీసీల అభ్యున్నతి కొరకు వాటిని ఖర్చు చేయాలని అలాగే అన్ని రాష్ట్రాల్లో కూడా బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని తద్వారా బీసీ లలో నైపుణ్యం గల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవన పరిస్థితి మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు బీసీ కులాల వారికి విద్యా మరియు ఉద్యోగ రిజర్వేషన్ల ఉన్న క్రిమిలేయర్ ఎత్తివేయాలని ప్రధానంగా విజ్ఞప్తి చేస్తున్నామని దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు తగు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు

రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదు

-బిబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ధోండి రమణ

ఆర్మూర్,మే 25 (సామాజిక తెలంగాణ):

రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి,రైతుల ఉద్యమంలో వందలాది మంది రైతుల ప్రాణాలు పోవడానికి కారణమైన బీజేపీకి రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు అని బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ అన్నారు.రాహుల్ గాంధీ పోరాటంతోనే కేంద్రం ఆ చట్టాలను వెనక్కి తీసుకుంది. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం అని రైతులకు మాట ఇవ్వడం జరిగింది. సన్నధాన్యానికి క్వింటాల్‌కు ?500 బోనస్ రైతు ఖాతాలో జమ చేస్తున్నారు.రైతుల పట్ల బిజెపికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే కేంద్రం తో మొత్తం ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని బీసీ సెల్ అధ్యక్షులు దోండి రమణ బిజెపికి సవాల్ విసిరారు .

త్రాగు నీటి అవసరాల కోసం నీటి విడుదల చేసిన డ్యామ్ అధికారులు

నాగార్జునసాగర్ మే 25 సామాజిక తెలంగాణ

నాగార్జునసాగర్ కుడి కాల్వ ద్వారా తాగునీటి అవసరాల కొరకు సోమవారం నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు,నాగార్జునసాగర్ డ్యాం పరిధిలోని కుడి కాల్వకు డి.ఈ శ్రీకాంత్,ఏఈఈ సుధా, డ్యాం సిబ్బంది యాంపల్లి రమణతో కలిసి నీటిని దిగువకు వదిలారు.ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజల తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు నీటి విడుదల నేపథ్యంలో కాల్వ పరివాహక ప్రాంతాల సిబ్బందిని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.ఈ కార్యక్రమంలో డ్యాం నిర్వహణ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన

-7 వ వార్డ్ కౌన్సిలర్ అశ్వ సరోజమ్మ,పెద్దయ్య

సామాజిక తెలంగాణ పత్రిక మే 25

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ గారి పుట్టినరోజు సందర్భంగా 7 వ వార్డ్ కౌన్సిలర్ అశ్వ సరోజమ్మ, అశ్వ పెద్దయ్య కుటుంబ సమేతంగా చైర్మన్ సురేష్ గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ గారి జన్మదిన వేడుకలలో పాల్గొన్న

- ఐజ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,

న్యాయవాది మాస్టర్ మధుకుమార్ & మిత్రబృందం

సామాజిక తెలంగాణ పత్రిక మే 25

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సి ఎం.సురేష్ జన్మదినం సందర్భంగా.నేడు అయిజ పట్టణం లోని వారి స్వగృహం నందు శాలువాతో సత్కరించి, స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన ఐజ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, న్యాయవాది మాస్టర్ మధుకుమార్ & మిత్రబృందం. ఈ కార్యక్రమంలో.. బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్, ఐజ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రాముల , కౌన్సిలర్స్ డాక్టర్ కృష్ణ, రజాక్ , కో -ఆప్షన్ మెంబర్ మౌలా, బస్వరాజు,తుప్పత్రాల బుడ్డన్న, మధు మాస్టర్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

డా బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ ఇరిగేషన్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల మధ్య కీలక సమావేశం

మక్తల్ మే 25 (సామాజిక తెలంగాణ)

ఉమ్మడి మహబూబ్ నగర్ కు తాగు సాగు నీటి సమస్య పరిష్కారం, ఉభయ రాష్ట్రాల మధ్య నీటి ఒప్పందాలకు సంబంధించిన సమావేశం సమావేశంలో పాల్గొన్న కర్ణాటక మైనర్ ఇరిగేషన్ మంత్రి బోస్ రాజ్ తెలంగాణ ఇరిగేషన్ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర పశుసంవర్ధక పాడి పారిశ్రామికాభివృద్ధి మత్స్య యువజన సర్వీసులు ఉ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి రాయచూరు ఎంపీ కుమార్ నాయక్ నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కర్ణాటక ఎమ్మెల్యే ప్రసన్న గౌడ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మేఘారెడ్డి వంశీకృష్ణ రాజేశ్ రెడ్డి ఉభయ రాష్ట్రాల ఉన్నతాధికారులు సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్రంలోని ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం అందించేందుకు

ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు కృష్ణా జలాల వినియోగం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు గతంలో నిర్లక్ష్యానికి గురైన అనేక ప్రాంతాలకు ప్రస్తుతం నీటి సరఫరా మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు కృష్ణా జలాల పంపిణీ విషయంలో తెలంగాణ హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుదిట్టంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరుల సమర్థ వినియోగం కోసం అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రతి ఇంటికి తాగునీరు అందించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు

బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లో పాల్గొన్న కె టి ఆర్ ఎమ్మెల్యే మాధవరం

కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్స్ లో జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు... ముందుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి మంత్రిగా కేటీఆర్ కూకట్పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని... బాల నగర్, జేఎన్టీయూ, కైతలాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం, అండర్పాస్ బ్రిడ్జ్ లు, మంచినీటికి ఇబ్బంది లేకుండా వాటర్ ట్యాంకులు.. ఎస్టీపి ప్లాంట్లు.. నూతన డ్రైనేజ్ వ్యవస్థ ఎక్కడికక్కడ ఓపెన్ జిమ్లు ,పార్కులు ,ఇలా చెప్పుకుంటూ పోతే వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేశామని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని ఇంకా సిగ్గు లేకుండా బాలనగర్ ఫ్లైఓవర్ ,కైతలాపూర్ ఫ్లై ఓవర్లు మేము నిర్మించామని చెప్పడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు... ఆనాడు నిధులు కొరత లేకుండా నెలకి 30 కోట్లు వరకు మంజూరు చేసేవారని కానీ నేడు రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా 25 కోట్లు కూడా నిధులు మంజూరు కావడం లేదని ..దీంతో ఏమీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు మాట్లాడుతూ ఎస్. ఐ .ఆర్ కు సంబంధించి ఓట్లు తొలగింపు ప్రక్రియలో

అవకతవకలకు సంబంధించి ప్రజలకు అర్థమయ్యేటట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు .ఓటు మీ హక్కు అంటూ ప్రజలకు ఓటు యొక్క ఆవశ్యకత వివరిస్తూ ఇంటికి ఎస్ఐఆర్ నమోదుకు సంబంధించి సంబంధిత అధికారి వచ్చినప్పుడు ఏ విధంగా వారికి వివరించాలి.. అన్నది కేటీఆర్ ప్రజలకు చెప్పడం జరిగింది .అలాగే గతంలో కూకట్పల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కార్యకర్తలు సైనికుల్లాగా పని చేస్తూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ స్థానం మాధవరం కృష్ణారావు కి ఇచ్చారని.. భవిష్యత్తులో కూడా లక్ష మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.. కూకట్పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు అందరూ ఒకే తాటిపై ఉండి ముందుకు వెళ్లడం ఆదర్శంగా తీసుకోవాలని.. కష్ట కాలంలో పార్టీ కండగా ఉండే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని.. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ...ఏ ఒక్క కార్యకర్తను కూడా ఇకమీదట వదిలిపెట్టేది లేదని వారందరినీ ఆదుకునే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ప్రకటించారు... ఎవరైతే కష్టపడతారో.. ప్రజల్లో ఉంటా రో వారికి కార్పొరేటర్ టికెట్టు కచ్చితంగా వస్తుందని భరోసా ఇచ్చారు.. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 గంటలు విద్యుత్ ఏ విధంగా ఇచ్చాము.. 24 గంటలు మంచినీరు ఇచ్చే బాధ్యత కచ్చితంగా తీసుకుంటామని తెలిపారు.. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు అయిన నిర్మించిందా అని ప్రశ్నించారు... ఒకవేళ నిర్మించినట్టు చూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో. ఎమ్మెల్యే వివేక్ ,ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపూర్ రాజు, గజ్జల నాగేష్, రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా. నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ ,మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు, పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు సెక్రెటరీలు,మహిళా నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక)

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు.మొత్తం 353 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు.త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి,ఆర్డిఓ మహేశ్వర్,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు .

ప్రజావాణిలో గ్రీన్‌ఫీల్డ్ హైవే భూనిర్వాసితుల వినతి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 25, (సామాజిక తెలంగాణ),:

జైపూర్ మండల పరిధిలోని నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు సమర్పించారు. కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలిసి ఆర్బిట్రేషన్ బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.గోపాల్‌పూర్, వేలాల, కిష్టాపూర్, రుమ్మిపూర్, కుందారం, బెజ్జాల, ఎల్కంటి, నర్సింగాపూర్, శెట్టిపల్లి, టేకుమట్ల, ఇందారం తదితర గ్రామాల్లో భూములు కోల్పోయిన రైతులకు గతంలో రూ. 20,80,000 ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, వాస్తవంగా రూ. 18 లక్షల 30వేలు మాత్రమే అందాయని, మిగిలిన మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని కోరారు. కొందరు రైతులకు కొంచెం లేటుగా ఆర్బిట్రేషన్ పెట్టుకున్న వాళ్లకు నష్టపరిహారం ఇంకా ఇవ్వలేదని వారు వాపోయారు భూనిర్వాసితులు తెలిపిన వివరాలను కలెక్టర్ సానుకూలంగా స్వీకరించి, సమస్యను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుందారం మాజీ సర్పంచ్ తుమ్మనపెల్లి నర్సింగరావు, సుందిళ్ల మల్లేష్, కట్కూరి రాంరెడ్డి, బుర్ర భూమయ్య, పలు గ్రామాల భూనిర్వాసిత రైతులు పాల్గొన్నారుద .

అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మే 25, (సామాజిక తెలంగాణ),:

మంచిర్యాల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీడియా ప్రతినిధులు ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా మీడియా సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ కృష్ణమూర్తి,అక్రిడేషన్ కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి మునీర్

మందమర్రి మే 25: (సామాజిక తెలంగాణ):

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి జర్నలిస్ట్ దివంగత ఎండి మునీర్ అని పాత్రికేయులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో దివంగత సీనియర్ జర్నలిస్టు మునీర్ ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికునిగా కార్మికుల సమస్యలపై కోల్డ్ బెల్ట్ ప్రాంత సమస్యలపై నిరంతరం తన కలం ద్వారా పత్రిక ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించిన వ్యక్తి మునీర్ బాయ్ అని పేర్కొన్నారు. తన జీవితమంతా ఈ ప్రాంత ప్రజల కోసమే త్యాగం చేశారని ఒక జర్నలిస్టు గా ప్రజల మనసుల్లో ఎనలేని స్థానం సంపాదించుకున్న వ్యక్తి మునీర్ బాయ్ అని పేర్కొన్నారు. ఆనాటి భూస్వాములకు, గూండాలకు ఎదురుగా నిలిచి గాయాల పాలైన వ్యక్తి తన జీవితమంతా పేద ప్రజల కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం పత్రిక ద్వారా, కలం ద్వారా కథనాలు రాసి పరిష్కరించిన గొప్ప వ్యక్తి మునీరని వారు పేర్కొన్నారు.ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ వంటి ప్రముఖ దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారని వారు పేర్కొన్నారు . ఆయన లేని లోటు మందమర్రి పాత్రికేయులకు తీరనిలోటాని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు,పాల్గొన్నారు .

సిరిసిల్ల డివిజన్ లో ఎన్నికలను పూర్తి చేసుకున్న పూసల సంఘం

-గెలిచిన అభ్యర్థులకు ఘన సన్మానం

(సిరిసిల్ల జిల్లా/ఎల్లారెడ్డి పేట మండలం సామాజిక తెలంగాణ పత్రిక)మే-25

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల డివిజన్ సంఘం ఎన్నికలు ఆదివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మద్దివేణి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి మద్దివేణి శ్రీధర్,కోశాధికారి నాగిశెట్టి శ్రీనివాస్,సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఖమ్మం శ్రీనివాస్,జిల్లా పూసల సంఘము వర్కింగ్ ప్రెసిడెంట్ ఖమ్మం గణేష్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున సిరిసిల్ల డివిజన్ పూసల ఎన్నికలు నిర్వహించారు అందులో భాగంగా మొదటగా సిరిసిల్ల డివిజన్ అధ్యక్షులుగా ముద్ర కొల ఆంజనేయులు గంభీరావుపేట వాస్తవ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శిగా నాగిశెట్టి నారాయణ తంగళ్ళపల్లి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కోశాధికారిగా కావేటి సత్యం గంజిరావుపేట ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సిరిసిల్ల డివిజన్ పూసల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నాగిశెట్టి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.తర్వాత స్థానం ఉపాధ్యక్షులు పోటీకి ముద్రకోల శ్రీనివాస్, తంగళ్ళపల్లి చేని ఎల్లం,ముస్తాబాద్ వీరి ఇద్దరి మధ్య పోటీ ఎదురుగా కాగా ముస్తాబాద్ కు చెందిన చేని ఎల్లం విజయం సాధించారు.ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులను రాజన్న సిరిసిల్ల జిల్లా పూసల సంఘం,డివిజన్ సంఘం పూసల కుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువు పూసల కులస్తులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన డాక్టర్ ఉదయ్ గౌతమ్

కూకట్‌పల్లి సామాజిక తెలంగాణ.

కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద టీపీసీసీ డాక్టర్స్ సెల్, సరళ దేవి ఫౌండేషన్ మరియు గౌతమ్ న్యూరో కేర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులతో పాటు ప్రత్యేక న్యూరోకేర్ కన్సల్టెంట్ సేవలను కూడా అందించారు. మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు, మందులు అందించడం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల పేద, మధ్యతరగతి కాలనీల వరకు ఈ కార్యక్రమాలను విస్తరిస్తున్నామని టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ ఉదయ్ గౌతమ్ పేర్కొన్నారు. కోవిడ్ మహమ్మారి తర్వాత రక్తనాళాల్లో బ్లడ్ క్లాట్స్ సమస్యలు పెరిగాయని, యువతలో హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్ కేసులు అధికమవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు మెడికల్ స్టూడెంట్స్, డాక్టర్లు కలిసి అవసరమైన జాగ్రత్తలు, మందుల వినియోగంపై సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రక్త పరీక్షలు, నరాల పరీక్షలు, బాడీ కంపోసిషన్ అనాలిసిస్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు .

నర్వ మహిళా భవన నిర్మాణ భూమి పూజ

-జైపూర్ మండలంలో నాలుగు చోట్ల మహిళా భవనాలకు భూమి పూజ

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 25, (సామాజిక తెలంగాణ):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా భవన్ నిర్మాణాలకు సోమవారం సీఎం వర్చువల్ విధానంలో భూమి పూజ చేశారు.అందులో భాగంగా జైపూర్ మండలంలోని జైపూర్, ముదిగుంట, టేకుమట్ల, నర్వ గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో భూమి పూజలు జరిగాయి. జైపూర్‌లో సర్పంచ్ కూన భాస్కర్, ముదిగుంటలో సర్పంచ్ ఆకుల రవికుమార్, టేకుమట్లలో సర్పంచ్ బల్ల వెంకటేష్, నర్వలో సర్పంచ్ ఆగిడి స్రవంతి లింగన్న మహిళా సంఘ సభ్యులతో కలిసి భూమి పూజలు చేసి నిర్మాణ ప్రాంతంలో ముగ్గులు పోశారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు సొంత భవనాలు నిర్మిస్తుండటంపై సర్పంచులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళా సంఘం భవన నిర్మాణానికి పూజ చేసిన

-సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి

సామాజిక తెలంగాణ దోమ మండలం మే25

దోమ మండల కేంద్రానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో మహిళా సంఘం భవనం మజూరు అయ్యింది. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి పూజ చేసిన సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, వార్డు మెంబర్ చాకలి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుద్యాల మల్లేష్, వెంకట్ రాములు, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణకు కట్టుబడి ఉంది : బండి రమేష్

కూకట్‌పల్లి సామాజిక తెలంగాణ.

తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ లక్ష్మికళ సినిమా హాల్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్‌గా రాచమల్ల బిక్షపతి గౌడ్, కమిటీ సభ్యులుగా కావాలి పాండు, ఎం. రమేష్, మెట్టు వినోద్, పి. నర్సింగ్ రావు, నోముల బాబురావులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన శ్రీ బండి రమేష్ గతంలో చిన్న గుడిగా ఉన్న శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చిన మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన దేవాదాయ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులు గ్రామంలోని ప్రతి కుటుంబంపై ఉండి అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధితో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆలయ కమిటీ బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆలయం అనేది కేవలం పూజలు జరిగే స్థలం మాత్రమే కాదని, అది మన సంస్కృతి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. అలాంటి పవిత్ర ఆలయ కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన మీరు అందరూ గ్రామ

ప్రజలను కలుపుకొని ఆలయ గౌరవాన్ని మరింత పెంచాలని సూచించారు. భక్తి భావంతో, సేవా దృక్పథంతో పనిచేస్తూ ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, దేవాలయాల పరిరక్షణ, ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, అలాంటి పార్టీకి ప్రతి ఒక్కరూ బలంగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, గాలి బాలాజీ , కోపిశెట్టి దినేష్ కుమార్ ,గంధం రాజు,నియోజకవర్గ ఓబీసీ అధ్యక్షులు తూము సంతోష్, రాచమల్ల శేఖర్ గౌడ్ తదితరులతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కళా భారతిలో ఘనంగా మహిళా వారోత్సవాలు

(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక) మే-25

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కళా భారతి లో-మహిళా వారోత్సవాలు న్యూట్రిషన్ మిషన్ థీమ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ ,మెప్మా, మున్సిపల్ డిపార్ట్మెంటు చేస్తున్న ఆక్టివిటీస్ చాలా బాగా ఉన్నాయి అని,ప్రజలకు ఎంత గానో లబ్ధి చేకూరుతుందో వివరించారు .ప్రజలందరు ప్రభుత్వ సేవలను పొందాలి అన్నారు.మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది అని, తద్వారా ఆరోగ్య సమాజం నిర్మించ బడుతుందని అన్నారు.కళాభారతిలో హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళు

ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు లో మహిళలు హెల్త్ చెకప్స్ చేయించుకోవాలని అని అన్నారు.ఏ స్కీం అయిన అది క్షేత్ర స్థాయి వరకు ప్రజల దాక చేరాలని అన్నారు.కార్యక్రమం చివర్లో ఆర్వీ లకు జంబో చెక్సీ రల డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. అంగన్వాడీ టీచర్స్ కి వంటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. జంక్ ఫుడ్ తినకూడదని,ఆయిల్ షుగర్ వాడకం తగ్గించాలని, పోషకహారం ప్రాధాన్యత ను వివరించి ప్రతిజ్ఞ చేయించారు.కళా భారతి లో ఏర్పాటుచేసిన

స్టాల్స్ ని మున్సిపల్ కమిషనర్ మేయర్ ప్రజా ప్రతినిధులు చూడడం జరిగింది.181,1098 టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు ,మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ ,పలుగురు కార్పొరేటర్స్, డిబ్లుఓ సరస్వతి, సీడీపీఓ సబిత, డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్ ,డీఎంసీ శ్రీవాణి టీఎంసీ మానస, ఐసీడీస్, సూపర్వైసర్స్, అంగన్వాడీ టీచర్స్, ఆర్పీస్, మహిళలు పాల్గొన్నారు .

ముఖ్యమంత్రిని కలిసిన వాషర్మెన్ (రజక) కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్

కూకట్‌పల్లి సామాజిక తెలంగాణ.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర వాషర్‌మెన్(రజక)కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ దాసరిరాజు అజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా సీఎంను కలిసిన అజయ్ కుమార్‌కు ముఖ్యమంత్రి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాషర్‌మెన్ సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు కార్పొరేషన్ ద్వారా చేపట్టాల్సిన పథకాలపై చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్పొరేషన్ బలోపేతానికి అవసరమైన అన్ని చర్యల్లో ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. దాసరిరాజు అజయ్ కుమార్ మాట్లాడుతూ , తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 12 సవంత్సరాల తరువాత మొట్ట మొదటి సారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రజక సమాజం నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ముఖ్యమంత్రి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. వాషర్‌మెన్ కార్పొరేషన్ సమాజ హక్కులు, యువతకు ఉపాధి అవకాశాలు, +ూ 102, యువత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. సీఎం ఇచ్చిన ప్రోత్సాహం తనకు మరింత బాధ్యతను గుర్తు చేసిందన్నారు. సామాజిక న్యాయం, బీసీ వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తన నియామకం ఆ దిశగానే మరో కీలక అడుగని అజయ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వాషర్‌మెన్ కుటుంబాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

వెల్దండలో ఈదురుగాలుల బీభత్సం

-చెట్లు విరిగి పడిపోవడంతో విద్యుత్ అంతరాయం

వెల్దండ, మే 25 సామాజిక తెలంగాణ

వెల్దండ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం వర్షం కారణంగా ఈదురుగాలులు విరుచుకుపడ్డాయి. గాలుల తీవ్రతకు ఎక్కడికక్కడ చెట్లు విరిగి పడిపోవడంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది.ఆర్టీసీ బస్టాండ్, బీసీ హాస్టల్ పరిసరాల్లో చెట్లు రహదారిపై పడిపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. సాయంత్రం ఐదు గంటల సమయంలో వర్షం, గాలుల బీభత్సం కారణంగా పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి.నారాయణపూర్ తండాలో పిడుగు పడి ఒక ఆవు మృతి చెందింది. హైదరాబాద్--శ్రీశైలం జాతీయ రహదారిపై చెట్లు కూలిపోవడంతో కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, గ్రామ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది చేరుకుని విరిగిన చెట్లు, కరెంటు స్తంభాలను తొలగించి రాకపోకలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు .

ఏబీవీపీ నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్‌గా ముక్తాల శాంతన్

నాగర్‌కర్నూల్, మే 25 సామాజిక తెలంగాణ

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 22, 23, 24 తేదీల్లో నిర్వహించిన ఏబీవీపీ ప్రాంత అభ్యాస వర్గంలో నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్‌గా ముక్తాల శాంతన్ను రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా శాంతన్ మాట్లాడుతూ, “నా మీద నమ్మకం ఉంచి జిల్లా కన్వీనర్ బాధ్యతలుఅప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. విద్యారంగ సమస్యలపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిరంతరం పోరాడుతుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ఏబీవీపీ దృష్టికి తీసుకురావచ్చు” అని తెలిపారు.జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శాంతన్‌కు తోటి స్నేహితులు, ఏబీవీపీ నాయకులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు .

ఇంధన ధరల పెంపుపై కేంద్ర ప్రభుత్వ వైఖరి దుర్మార్గం

- మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్

ఆమనగల్లు, మే 25 సామాజిక తెలంగాణ

రోజురోజుకూ విచ్చలవిడిగా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలపై మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య, మధ్యతరగతి ప్రజల నడుం విరుస్తున్న కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరిని సోమవారం ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు అదుపులోనే ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పన్నుల రూపంలో ప్రజలపై మోయలేని భారం మోపుతోందని మండిపడ్డారు. ఇంధన ధరల పెరుగుదల వల్ల దేశంలో ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదన్నారు. తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో కూడా కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు .

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని విజ్ఞప్తి

మర్రిగూడ, మే 25 సామాజిక తెలంగాణ

మునుగోడు నియోజకవర్గ మైనార్టీ సంఘం కోఆర్డినేటర్ అబ్దుల్ రజాక్ గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ , “భారతదేశంలో కోట్లాదిమంది హిందువులు గోవును పవిత్రంగా భావిస్తున్నారు. వారి మనోభావాలను గౌరవిస్తూ గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి” అని అన్నారు.అదేవిధంగా రాబోయే బక్రీద్ సందర్భంగా ముస్లిం పెద్దలు గోవులను బలి ఇవ్వకూడదని తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు .

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం

- రజిని సాయిచంద్ నియోజకవర్గం సభ్యత్వాల ఇంచార్జి



ఆమనగల్లు, మే 25 సామాజిక తెలంగాణ

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జీ రజినీ సాయిచంద్ పిలుపునిచ్చారు. సోమవారం ఆమనగల్లు మండల పరిధిలోని రాంనుంతల సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ అస్థిత్వానికి రక్షణ కవచంగా నిలిచేందుకు కార్యకర్తల సమూహంగా సభ్యత్వ నమోదు జరగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు అధ్వాన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలనే నినాదంతో ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. సభ్యత్వ నమోదుతో పార్టీ సంస్థాగత నిర్మాణం పటిష్టం చేయాలన్నారు. పార్టీపై విధేయతతో ఉండే నాయకులు, కార్యకర్తలను గుర్తించి.. వారికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సభ్యత్వ నమోదు డిజిటల్ పద్ధతిన సాగుతుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 25 నుంచి వచ్చే నెల 25 వరకు ‘సర్’ కార్యక్రమం నిర్వహిస్తుందని, బూత్ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండి, బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, సింగిల్ విండో చైర్మన్లు గంప వెంకటేష్, జూపల్లి భాస్కర్ రావు, మాజీ జడ్పీటీసీలు విజిత రెడ్డి, దశరథ్ నాయక్, రవితేజ, మండల అధ్యక్షులు కంబాల పరమేష్, జైపాల్ రెడ్డి, పుట్టరాంరెడ్డి, విజయ్ గౌడ్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాసయాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, దుడ్డు ఆంజనేయులు యాదవ్, ఎనమల్ల రమేష్, నాగిళ్ల జగన్, సర్పంచులు వ్యక్తావత్ శ్రీనునాయక్, శ్రీను, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, ఎంగలి రఘు, సురమల్ల సుభాష్, అనంతుల సైదులు గౌడ్, దోనాదుల కుమార్, గండికోట శంకర్, కోట శ్రీను, కొమ్ముప్రసాద్, పరమేష్, గోవింద్ శ్రీధర్, సురిగిమల్ల శేఖర్, రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు .

ప్రతి ఒక్కరికీ అండగా ఉంటాం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, మే 25 సామాజిక తెలంగాణ

పేదలకు వైద్య సహాయం అందించడంలో ఎలాంటి లోటులేకుండా.. ప్రతిఒక్కరికీ అండగా నిలబడటమే మా లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. హైద్రాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి సీఎంరిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు తమ వైద్యానికి సంబంధించి అన్ని డాక్యుమెంట్లు (బిల్లులు, మెడికల్ రిపోర్టులు) మా కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. పత్రాలను పరిశీలించి ప్రభుత్వానికి పంపించి ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాడుగుల మండలం అధ్యక్షుడు భట్టు కిషన్ రెడ్డి, ఉపసర్పంచ్లు విజయ్ రాథోడ్, దళపతి, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, జగన్ గౌడ్, సందీప్, యాదగిరి రెడ్డి, భాస్కర్, అశోక్, వెంకట్ రెడ్డి, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

చివరి గింజవరకూ కొనుగోలు చేస్తాం

- వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి

- వడ్ల కొనుగోలు 85% పూర్తి

ఆమనగల్లు, మే 25 సామాజిక తెలంగాణ

ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల రైతుల నుండి వడ్లను 85% కొనుగోలు చేసినట్లు మరో వారం రోజుల్లో 100% పూర్తి చేస్తామని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ తెలిపారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. 691 రైతుల నుండి 35,965 క్వింటాళ్ల వడ్లను, 550 రైతుల నుండి 35,140 క్వింటాళ్ల మక్కలను, రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు పొద్దు తిరుగుడు సైతం కొనుగోలు చేస్తున్నట్లు అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు, అతిత్వరలో విశ్రాంతి భవనాన్ని ప్రారంభిస్తామని పేర్కొన్నారు. రైతులు వడ్లను ఆరబెట్టుకొనుటకు రూ. 14లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని అన్నారు. రైతుల నుంచి చివరిగింజ వరకూ కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడొద్దని తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు తాళ్ల రవీందర్, వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్, నరేష్ నాయక్, జెల్ల రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు .

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డీసీపీ

ఆమనగల్లు, మే 25 సామాజిక తెలంగాణ

ఆమనగల్లు పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా డీసీపీ నారాయణరెడ్డి, మహేశ్వరం ఏసీపీ జానకీ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతున్న తీరును వారు స్వయంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను రైతులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లపై ఆరా తీశారు. రైతులు, వ్యాపారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మార్కెట్ పరిసరాల్లో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, ఎస్. హెచ్.ఓ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సీతారాం రెడ్డి, డైరెక్టర్లు తాళ్ల రవీందర్, వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్, నరేష్ నాయక్, జెల్ల రమేష్ గౌడ్ మరియు ఏఈఓ బాలకృష్ణ, నిఖిత, సింగల్ విండో అధికారి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు .

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీనివాస్ గౌడ్

ఆమనగల్లు, మే 25సామాజిక తెలంగాణ

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్ లతో కలిసి సోమవారం టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. గత 32 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి తాను చేస్తున్న నిరంతర సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అటు కార్యకర్తలను ఆయా సంఘాలను సభ్యులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచిస్తూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వివరించిన విన్నపంపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని త్వరలోనే సముచిత స్థానం కల్పిస్తారని టీపీసీసీ సభ్యులు అయిల్లా శ్రీనివాస్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com